1

నవతెలంగాణ

మహబూబ్‌నగర్

మంగళవారం | జనవరి 21. 2025 | www.navatelangana.com

ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో కరాటే కోర్సు ప్రారంభం



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటాన మస్ కళాశాలలో సోమవారం మహిళా సాధికారిక విభాగం , మహిళా రక్షక విభాగం, జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఇంటర్నేషనల్ షోటోకాల్ సమన్వయంతో ఆత్మ రక్షణ కోర్స్ కరాటే కళాశాల ప్రారంభించినట్లు వైస్ ప్రిన్సిపాల్ పద్మ అనురాధ తెలిపారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు ఈ యొక్క శిక్షణ అనేది చాలా అవసరం, దీనిని నేర్చుకోవడం వల్ల విద్యార్థులు ఆత్మ రక్షణ కొనసాగుతారని తెలిపారు.ఈ శిక్షణ కోర్సును జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ స్కూల్ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎత్తిన చెన్నయ్య ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతున్నట్లు ఆమె వెల్లడించింది. నేటి సమాజంలో విద్యార్థులు మహిళలు, ఆత్మస్థైర్యం కలిగిఉన్నప్పుడే మన యొక్క జాతి అభ్యుదయం చెందాలంటే, ప్రతి ఒక్క విద్యార్థిని కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని సూచించారు. ఈ శిక్షణలో కరాటే పవర్ యోగ జూడో కర్ర సాము, నాంచారి ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి మహిళా సాధికారత విభాగం కన్వీనర్ వాసంతి , సభ్యులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ మోసగాళ్ళతో అప్రమత్తంగా ఉండాలి :ఏఎస్సై



నవతెలంగాణ- నవాబ్ పేట

సైబర్ మోసగాళ్ళతో మనకెందుకులే అనుకోకండి అని ఏఎస్సై జనార్దన్ అన్నారు.సోమవారందండల కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా సైబర్ క్రైమ్ గురించి,రోడ్డు భద్రతా వారోత్సవాలు గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్ వినియోగదారులకు పలు రకాల సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. రోడ్డు మార్గంలో ప్రయాణించే సమయంలో డ్రైవర్ భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.కారులో అయితే సీటు బెల్టు , ద్విచక్ర వాహనంపై అయితే హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండొచ్చు అని అన్నారు.తమ మొబైల్ ఫోన్లకు అనుమానాస్పద కాల్స్, మెసేజ్లు,ఈ మేయిల్స్, లింక్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సైబర్ నేరస్తుల నుంచి వచ్చే కాల్స్ మెసేజ్లు క్లిక్ చేయవద్దని చెప్పారు.అనుమానాస్పద కాల్స్ సందేశాలపై (cybercrime.gov.in) లో తక్షణమే ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరస్తులకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా తక్షణమే వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శెట్టి నాయక్ లోకేష్ కాజా హెూం గార్డ్ ఆంజనేయులు కాంగ్రెస్ నాయకులు నీల్య నాయక్ వాహన దారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వ్యవసాయ కూలీల పక్షాన నిలబడి వారి హక్కుల కొరకు పోరాడుతున్న తెలంగాణ సంఘం వ్యవసాయ కార్మిక సంఘమని స్థానిక ఎమ్మెల్యే యెన్నాం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ మండలంలోని మన్నెంకొండ దేవస్థానం దగ్గర వ్యవసాయ కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండరును ఆయన ఆవిష్కరించారు. నిరంతరం కూలీల పక్షాన వారి హక్కుల కొరకు ప్రజా పాలన ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు ఈనెల 26న భూములను ప్రతి పేద వారికి 12 వేల రూపాయలు ఇస్తానని మాట నిలుపుకో పోతున్నామని తెలిపారు వ్యవసాయంలో అనేక మార్పులు జరుగుతున్నాయని వాటిలో కూలీల సంఖ్య కూడా పెరుగుతుందని తెలిపారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్,మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, వైఎస్ఆర్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్, ఉపాధ్యక్షులు వి.హనుమంతు, మండల నాయకులు దున్న ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

పథకాలను అమలుకు పకడ్బందీగా పరిశీలన

- ఎంపీడీవో జయరాం నాయక్



నవతెలంగాణ- నవాబ్‌పేట

పథకాల అమలు పకడ్బందీగా పరిశీలన జరుగుతుందని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు.సోమవారం మండల పరిధిలోని హన్మసానిపల్లి రుద్రారం గ్రామాలలో ఏర్పాటు చేసిన గ్రామ సభలకు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల జారీ అనే నాలుగు పథకాలను అమలు చేసేందుకు పకడ్బందీగా అమలు చేయాలని నాలుగు రోజుల పాటు జరిగే పలు గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో నాలుగో రోజు సోమవారం ఏర్పాటు చేసిన గ్రామ సభలకు సంబంధించిన ప్రత్యేక కమిటీల అధికారులు లబ్ధి దారుల దరఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసులు నవాపేట, పల్లెగడ్డ, ఎంపీడీవో జయరాం నాయక్ హన్మసాని పల్లి,రుద్రారం,ఎంపీఓ బద్రు నాయక్ చిన్నమేగ్యా తండా, నీర్సాబ్ తాండా,డిప్యూటీ తహశీల్దార్ గాయత్రీ మెట్టుగడ్డ తండా వెంకటేశ్వర తాండా, వ్యవసాయ అధికారి కృష్ణ కిషోర్ కామారం, గురుకుంట, ఐసీడీఎస్ సూపర్ వైజర్ రాజరాజేశ్వరీ లోకిరేవు,ఏపీఓ జ్యోతి కిషన్ గూడ గ్రామ పంచాయతీలలో విజయవంతం చేశామని తెలిపారు. కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీల సభ్యులు, మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మసానిపల్లి రవి రుద్రారం కృష్ణ గౌడ్ మధుసూదన్ రెడ్డి రవిందర్ గౌడ్ వెంకటేష్ నవాబ్ పేట బంక వెంకటయ్య బంక ఆంజనేయులు కోట్ల రాజేష్ కొల్లి నర్సింహులు హజహర్ అలీ చిర్ర సత్యం నీలకంఠ ఆనంద్ వివిధ గ్రామాల్లోని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దశ దినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు జోగు దేవస్వామి భార్య పద్మ గత పదిరోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.సోమవారం వారి దశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కుచుకుళ్ల రాజేష్ రెడ్డి తిమ్మాజిపేట మండల కేంద్రానికి చేరుకొని పద్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట వివేక్ రెడ్డి దానం బాలరాజు భాస్కర్ రెడ్డి, లింగం నాగసాయిలు, దామోదర్ రెడ్డి ,మదవులు లక్ష్మి ,నారాయణ, వట్టేపు వెంకటయ్య శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు పరిశీలించి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో వివిధ శాఖల అధికారులను సమావేశ పరచి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సమస్యలపై దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో వారికి తగు సూచనలు ఇవ్వాలని చెప్పారు,శాఖల వారీగా పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజావాణి కార్యక్రమం లో సోమవారం వివిధ శాఖలకు సంబంధించి ప్రజల నుండి 85 దరఖాస్తులు వచ్చినట్లు ఆమె తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కరువులో పేదలను కాపాడింది

ఎర్రజెండా

కరువు కాటకాలకు ఆకలి చావులకు వలసల జిల్లాగా పేరున్న పాలమూరులో పేదలకు అండగా నిలిచింది సీపీఐ(ఎం).1986-87లో వర్షాలు కురువక జిల్లాలో కరువు విలయతాండవం చేస్తున్న సందర్భంలో మనుషులకు తిండి లేకపోగా పశువులకు సైతం గ్రాసం కరువయ్యింది.అలాంటి సందర్భంలో చేతనైనా వారు వలసలు సుదూర ప్రాంతాలకు పోయేవారు. ఇంటిదగ్గర వృద్ధులు, పిల్లలు అరకొర తిండితో అర్థాకలితో కాలం గడిపేవారు. దీంతో ఆకలి చావులకు గురవుతున్న రోజులవి. ఆకలి చావుల నివారణ కోసం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు 84 కేంద్రాలను అంబలి కేంద్రాలు నడిపి ఆకలి దప్పికలను తీర్చిన పార్టీ సీపీఐ(ఎం). పెబ్బేర్ మండలం గుమ్మడంలో జరిగిన మొదటి ఆకలి చావును వెలుగులోకి సీపీఐ(ఎం)తీసుకొచ్చింది.మీడియా సైతం వాస్తవాలను ప్రతిబింబించే విధంగా శీర్షికలు పెట్టింది. అప్పటి సీఎం ఎన్టీ రామారావు దృష్టికి సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఎన్‌టీఆర్ పెబ్బేరు మండలం గుమ్మడం వచ్చి ఆకలితో చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించారు.ఎవరూ ఆకలి చావులకు గురికాకూడదని అక్కడ జరిగి బహిరంగ సభలో కరువు ఫెంచన్లు ప్రకటించారు. అప్పటి నుండే జిల్లాలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో భూపోరాటాలకు శ్రీకారం చుట్టారు. 2025 నుంచి జరుగనున్న సీపీఎం రాష్ట్ర మహాసభల సందర్భంగా నవతెలంగాణ ప్రత్యేక కథనం.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

- ఆకలి చావుల నివారణకు అంబలికేంద్రాల ఏర్పాటు..
- 1986-87లో కరువు కోరల్లో పాలమూరు
- కరువును పరిశీలించిన పి. మధు, భీమిరెడ్డి నర్సింహారెడ్డి



1986-87లో రాష్ట్ర వ్యాప్తంగా కరువు విలయ తాండవం చేస్తున్న రోజులవి. ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాధారణంగానే కరువు కనిపిస్తోంది. సాగునీరు లేక సాగు భూములన్నీ బీళ్లుగా మనకు దర్శన మిచ్చేవి.వందలాది పీట్లు బోరు వేసినా చుక్క నీరు రాని పరిస్థితి.కృష్ణ, తుంగబద్ర వంటి జీవ నదులు సైతం ఎండిపోయేవి. దీంతో తాగడానికి సైతం నీళ్ల కరువయ్యేవి. వర్షాలు లేక విత్తనాలు వేయలేని పరిస్థితి.ఇంట్లో తిండి గింజలు కరువయ్యి ఆకలికి అలమటించేవారు. ఉపాది లేక ఉమ్మడి జిల్లా నుండి ప్రతి యేటా 15 లక్షల మందికి పైగా వలస పోయేవారు.కొంతమంది దుబాయి, ముంబాయి, అరబ్ దేశాలకు సైతం వలసలు పోయేవారు.తాండవిస్తున్న కరువు వల్ల ఉమ్మడి జిల్లాలో ఆకలి చావులు మొదలయ్యాయి. నేటి వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామంలో మొట్టమొదటి ఆకలితో చనిపోయిన ఘటనలున్నాయి. సీనియర్ కమ్యూనిస్టు నాయకులు ఆర్. రాంరెడ్డి, ఈశ్వర్, కిల్లెగోపాల్ రాఘవరెడ్డి, భాస్కర్‌రెడ్డి నాగిరెడ్డి ఎ,రాములు తదితరులు బాదిత కుటుంబాన్ని పరామర్శించారు.సీపీఎం రాష్ట్ర కమిటికి సమాచారం ఇవ్వడంతో పీ. మధు, భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి, లు ఘటనా స్థలానికి వచ్చారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రెండు మూడు నెలలగా వివిధ ప్రాంతాలలో ఆకలి చావులు సంభ వించాయి. కరువు ప్రాంతాలను పరిశీలన చేయడానికి అప్పట్లో బెంగాల్ ఎంపీ విప్లవదాస్‌గుప్త ఈ ప్రాంతానికి వచ్చారు.ఆతర్వాత ఈసందర్భంగానే అంబలి కేంద్రాల ఏర్పాటుకు సీపీఐ(ఎం) ఉమ్మడి రాష్ట్రం నుండి సహాయ సహకా రాలను అందించారు.వనపర్తి జిల్లా రేముద్దుల, పెద్దగుడెం, చిట్యాల, కడుకుంట్ల కొల్లాపూర్ నియోజక వర్గంలో సింగోటం, వీపనగండ్ల, గోవర్ధనగిరి, కల్వరాల, అచ్చంపేట ప్రాంతాలలో ఆకలి చావులు సంభవించాయి.ఈ ప్రాంతాలల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అంబలి కేంద్రాలు నడిపి ప్రజల ప్రాణాలను కాపాడారు.



భూసమస్యలు సైతం ముందుకు వచ్చాయి.అప్పటి ప్రభుత్వం భూములు పంచినా పేదలకు భూములు పంచినా పట్టాలు పేదల చేతుల్లో భూములు భూస్వాముల స్వాధీనంలో ఉండేవి. పట్టా ఉన్న పేద వారు భూమి సాగు చేయడానికి వెలితే భూస్వాములు కన్నెర్ర చేసి తరమి కొట్టేవారు. తూంకుంట గ్రామంలో దళిత ఊశన్న ప్రభుత్వం అర ఎకరం భూమి పట్టా ఇచ్చింది.ఆ భూమి భూస్వామి జమ్ముల వెంకట్‌రెడ్డి స్వాధీనంలో ఉండేది. ఆభూమిపై ఎర్రజెండాను పాతి బాదితునికి స్వాధీనం చేసేలా ఎర్రజెండా కృషి చేసింది. ఈ వార్త ప్రతి గ్రామానికి ఎగబాకింది. సీపీఐ(ఎం) భూసదస్సులు జరిపితే వందలాది మంది దరఖాస్తులు ఇచ్చేవారు. కల్వకుర్తి, అచ్చంపేట నాగర్‌కర్నూల్ వనపర్తి నియోజకవర్గ పరిధిలో భూ సమస్యలు వచ్చాయి. సదస్సులకు ఎమ్మెల్యేలు కొండిగారి రాములు,కుంజాబోజ్జి, పాటూరి రామయ్య, వ్యకాస నాయకులు కృష్ణమూర్తి, పివీఆర్ చంద్రం మధు తదితర నాయ కులు సదస్సులకు హాజరయ్యేవారు. తిప్పారెడ్డిపల్లి, రంగాపూర్ ప్రాంతాలల్లో భూపోరాటాలు జరిగాయి. పేదలకు భూములు పంచాలని పోతారెడ్డిపల్లి, జాజాల, వంగూరు, పంజుగుల, గుండూరు, లింగసానిపల్లి లలో భూపో రాటాలు చేశారు. అదేవిధంగా గంట్రావుపల్లి, వెంకట్రావు పేటలోనూ పోరాటాలు నిర్వహి ంచారు. డి.బాల్‌రెడ్డి, పరుష రాములు,శ్రీనివాస్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి లపై 40 రోజుల కండీషన్ బేయిల్ ఇచ్చారు. వకీల్ చంద్రకుమార్ సైతం అప్పట్లో హాజరయ్యారు.

అంబలి కేంద్రాలకు దాతలు విరివిగా విరాళాలిచ్చారు



ఉమ్మడి జిల్లాలో సుమారు 84 అంబలి కేంద్రాలను నడిపిన నిర్వహించాం. కేంద్రాల నిర్వహణ కోసం దాతలు విరివిగా విరాళాలిచ్చారు. రాష్ట్ర నాయకులు వివిధ కేంద్రాలను సందర్శించి ప్రజల స్థితి గతులను పరిశీలించారు కూడా. చుక్కపల్లి పిచ్చయ్య వంటి దాతలు , యువజన విద్యార్థి సూంఘాలు యూటిఎఫ్ తధితర ప్రజా సంఘాల వారు విరాళాలు వసూలు చేసి అంబలి కేంద్రాల నిర్వహణకు పంపారు. నెల్లూరు, ప్రకాశం వంటి జిల్లాల నుంచి యువజన కార్యకర్తలు అంబలి కేంద్రాల నిర్వహణకు వచ్చి సహాయ సహకారాలు అందించారు.

కిల్లెగోపాల్,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు,
మహబూబ్‌నగర్ జిల్లా

సీపీఐ(ఎం) 4వ గోడపత్రిక పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- హన్వాడ

భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్కిస్ట్ సిపిఐ ఎం మండల శాఖ హన్వాడ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో నాల్గవ మహాసభ లగోడ పత్రిక ను సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా సీపీఐ(ఎం) మండల అధ్యక్షులు ఏ లక్ష్మయ్య హాజరై మాట్లాడారు.. ఈ నెల 25నుంచి 28వరకూ నాల్గవ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతాయన్నారు. ఈ మహా సభలకు ముఖ్య అతిథులు గా సీపీఐ(ఎం) కేంద్ర పొలిటిబ్యూరో సభ్యురాలు బృందకరత్ బీవీ రాఘవులు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు టంకర రాములు ,ర్యాకమయ్య బాలకిష్టయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

విద్యాలయాలు కుల,మత,వర్గ రహిత కేంద్రాలుగా ఉండాలి: టీఎస్‌యూటీఎఫ్

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



విద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా ఉండాలి తప్ప కుల,మత, వర్గ కేంద్రాలుగా మారకూడదని ఆ పేరుతో ఉపాధ్యాయులపై జరిగే దాడులను అందరూ ఖండించాలని,ఉపాధ్యాయులపై దాడిని ఏ సమాజం అంగీకరించదు అని టీఎస్ యూటీఎఫ్. జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఇటీవల రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు పై దుండగులు జరిపిన దాడి సంఘటనకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఉపాధ్యాయ సంఘాలు మధ్యాహ్న భోజన విరామ సమయంలో మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నల్ల బాడ్జీలు ధరించి నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న నేతలందరూ రాములు గారిపై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.రవికుమార్,పి.ఆర్‌టీయు.జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.మధుసూదన్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాములు,డి.టీ.ఎఫ్ నాయకులు నర్సప్ప,టీఎస్‌యూటీఎఫ్.మండల అధ్యక్షులు అక్తర్ హుస్సేన్, మండల కార్యదర్శి జె.వెంకటయ్య,ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి,పి.వెంకటేష్, మల్లేష్,హన్మంతు, ఏం.అరుణశైలజ, చంద్రశేఖర్,నాగయ్య లు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో అర్హులందరి పేర్లు ఆమోదించండి

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- ఎవరికీ అన్యాయం జరగకుండా చూడండి
- నేను కూడా గ్రామ సభలకు ఆకస్మికంగా హాజరవుతా

నవతెలంగాణ- రాజాపూర్ /బాలానగర్/జడ్చర్ల



ఈనెల 21 నుంచి 25 వ తేదీ వరకు జరగనున్న గ్రామ సభల్లో ఇందిరమ్మ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాల్గొని అర్హులందరికీ న్యాయం జరిగేలా చూడాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. తాను కూడా కొన్ని గ్రామ సభలకు ఆకస్మికంగా హాజరు అవుతానని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరు లో ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాలని ఆయన అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులను కోరారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఏ ఒక్క పేద కుటుంబానికి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఆయా గ్రామాలకు చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారుల పైననే ఉందని అనిరుధ్ రెడ్డి గుర్తు చేశారు. అధికారులు ఆమోదించిన జాబితాలలో అనేకమంది అర్హుల పేర్లు లేవని ఇప్పటికే ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాలకు చెందిన అర్హులందరి పేర్లను జాబితాలో చేర్చి వాటిని గ్రామసభలలో ఆమోదించాలని సూచించారు. ఈవిషయంలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు సహకరించాలన్నారు. గ్రామ సభలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటుగా ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొని గ్రామసభలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు.తాను కూడా గ్రామసభలలో ఆకస్మికంగా పాల్గొంటానని వెల్లడించారు. అధికారులు గ్రామ సభలలో ఆమోదించిన జాబితాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కూడా పంపాలని కోరారు. గ్రామ సభలలో అర్హులైన వారి పేర్లను జాబితాలోకి చేర్చడంలో ఇబ్బందులు ఎదురైన పక్షంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి స్వయంగా గాని, లేదా 83280 09760 ఫోన్ నెంబర్ ద్వారా గాని ఫిర్యాదులు చేయాలని అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఫోన్లను అప్పగింత



నవతెలంగాణ బాలానగర్

బాలానగర్ మండల మండలం లోని వివిధ గ్రామాలలో 2023 సంవ త్సర నుండి 2024 సంవత్సరం వరకు దాదాపు 220 ఫోన్లు మిస్ అయ్యాయి. దాంట్లో 126 ఫోన్లు రికవరీ అయ్యాయి. సోమవారం పోలీస్ స్టేషన్లో ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు తిరిగి తమ ఫోనులను సీఐ నాగార్జున గౌడ్, ఎస్సై తిరుపాజీ అందజేశారు. కార్యక్ర మంలో ఐటీ కో టీం మహబూబ్ నగర్, బాలానగర్ సిబ్బంది పాల్గొ న్నారు.

నేటి నుంచి 24 వరకు గ్రామ సభలు

- షెడ్యుల్ ప్రకారం నిర్వహించాలి
- లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ
- కలెక్టర్ విజయేందిర బోయి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి 24వ తేదీ వరకూ గ్రామసభలు షెడ్యూల్ ప్రకారం విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ మినీ ప్రధాన సమావేశ మందిరం నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు లతో కలిసి జిల్లాలోని నియోజక వర్గ ప్రత్యేక అధికారులు,మండల ప్రత్యేక అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,ఎంపీడీఓలు,తహసీల్దార్ లు,పంచాయతీ కార్యదర్శుల వెబ్‌ఎక్స్ సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) మంగళవారం నుంచి 24 వరకు గ్రామ సభల నిర్వహణ విస్తృత ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల వంటి కీలకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యుల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలన్నారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, తాగు నీరు,నీడ ఏర్పాటుకు టెంట్,మైక్ సెట్ తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ సభల వద్ద నాలుగు పథకాల అర్హుల జాబితాను ప్రదర్శించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని ఆదేశించారు.గ్రామ సభల షెడ్యూల్ మండల సమాఖ్య,గ్రామ సంఘం అధ్యక్షురాలు కు సమాచారం అందించి మహిళా సంఘాల మహిళలు పాల్గొనేలా చూడాలన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కూడా సమాచారం అందించి భాగస్వామ్యులను చేయాలన్నారు. ఉపాధి హామీ పనులు నిర్వహించిన కుటుంబాలు గ్రామ సభలకు హాజరు అయ్యేలా చూడాలన్నారు.గ్రామ సభలు రాష్ట్రీయ గీతం తో ప్రాంభించాలని అన్నారు.ప్రభుత్వం నుండి వచ్చిన సందేశం చదవాలని అన్నారు . రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్ధిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలన్నారు. గ్రామ సభలో ప్రజా పాలన లో వచ్చిన రేషన్ కార్డు దరఖాస్తులు,పౌర సరఫరాల శాఖ నుండి అందిన జాబితా,మీ సేవ పోర్టల్ లో రేషన్ కార్డు లో కుటుంబ సభ్యుల చేరిక దరఖాస్తులు, రుణ మాఫీ జాబితా,వ్యవసాయ యోగ్యమైన, యోగ్యం కాని భూముల లబ్ధిదారుల జాబితా,2023-24 సంవత్సరం లో ఉపాధి హామీ పథకం లో 20 రోజుల పని చేసిన కుటుంబం ల భూమి లేని వ్యవసాయ కూలీల జాబితా,ఇందిరమ్మ ఇండ్ల ఇంటి స్థలం,ఇంటి స్థలం లేని జాబితాలు ఉండాలన్నారు. అభ్యంతరాలుంటే స్వీకరించాలని,కొత్త దరఖాస్తులు కూడా స్వీకరించాలన్నారు.ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలన్నారు. అర్హులైన అందరికీ నాలుగు సంక్షేమ పథకాలు అందించనున్నట్లు తెలిపారు.రేషన్ కార్డులు జారీ,ఇందిరమ్మ ఇండ్ల నిరంతర ప్రక్రియ అని,జాబితాలో పేరు లేకుంటే గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామ సభలో జాబితా తుది జాబితా కాదని,గ్రామ సభ లో ప్రదర్శించిన జాబితా,కొత్త దరఖాస్తులు స్వీకరించి పరిశీలన అనంతరం ప్రభుత్వ ఆదేశాల ననుసరించి అందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో రోడ్లు భవనాల అతిథి గృహం వద్ద సీపీఐ(ఎం) నాయకులు ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు మహిముద్, మండల కార్యదర్శి ఎస్ రాజు మాట్లాడుతూ.. ఇట్టి మహాసభ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 25 నుంచి 28 వరకు రాష్ట్ర మహాసభలు జరుగుతాయని పేర్కొన్నారు. మహాసభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బృందాకరత్ ,బీవి రాఘవులు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసంఘటిత కార్మికులు సమస్యలు చర్చించి ,భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో భారతీయుడు, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.



వీపనగండ్ల.: సిపిఎం రాష్ట్ర 4 వ మహాసభలను విజయవంతం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి అన్నారు డి బాల్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ముందు సోమవారం రోజు సిపిఎం రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రికను సిపిఎం నాయకులతో కలిసి ప్రజల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో 25వ తేదీ నుండి 28 వరకు సిపిఎం రాష్ట్ర 40వ మహాసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి మండల కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటయ్య ఆశన్న ఈశ్వర్ సీనియర్ నాయకులు బాలస్వామి నాయకులు వెంకటేశ్వర గౌడ్ శ్రీనివాసులు రామకృష్ణ నవీన్ తదితరులు పాల్గొన్నారు

శ్రీధర్ రెడ్డి హత్యా నిందితులను పట్టుకోండి

- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

లక్ష్మీపల్లి శ్రీధర్ రెడ్డినీ హత్య చేసిన నిందితులను వెంటనే పట్టుకోవాలని కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఎస్పీ రావుల గిరిధర్‌ను కోరారు. శ్రీధర్ రెడ్డి హత్య కేసు కు సంబంధించిన విషయమై టీఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం ఎస్పీని కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడు నెలల క్రితం లక్ష్మీపల్లికి చెందిన మండల బీ.ఆర్.ఎస్ నాయకులు శ్రీధర్ రెడ్డి హత్యకుగురై ఏడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు నిందితులను పట్టుకోకపోవడం విడ్డూరం అని మాజీ ఎం.ఎల్ బీరం.హర్షవర్ధన్ రెడ్డి విమర్శించారు. ఇలాంటి చర్యల వల్ల కుటుంసభ్యులలో, నాయకులలో ఆత్మస్థైర్యం కోల్పోయి అభద్రత భావానికి గురవుతున్నారని అన్నారు. స్పందించిన ఎస్.పీ రావుల.గిరిధర్ నిందితులను పట్టుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. చాలా సమయం ఓపికపట్టామని అతి త్వరలో ప్రజాక్షేత్రంలో ఉద్యమాలు చేస్తామని, నిందితులను పట్టుకునేవరకు పోరాడుతామని అన్నారు. బీరం.హర్షవర్ధన్ రెడ్డి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, బీ.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు అభిలాష్ రావు, మాజీ ఎం.పీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పీటీసీ వెంకట్రావమ్మ, మండల అధ్యక్షులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్ట్ దారుణం

- ఇది ప్రజాపాలన కాదు .. ప్రజలను పీడించే పాలన
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ- వనపర్తి

అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం మైలారంలో మైనింగ్ కు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసనకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన ప్రొఫెసర్ హరగోపాల్, ఇతర ప్రజాసంఘాల నాయకులను అరెస్ట్ చేయడం కాంగ్రెస్ సర్కారు నియంతృత్వ పాలనకు నిదర్శనం అని నిరంజన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. ప్రొఫెసర్ హరగోపాల్ ప్రశ్నించే గొంతుక అని ప్రజల జీవనవిధానాన్నికి భంగం కలిగించే మైనింగ్ ఆపాలని పోరాడుతున్న ప్రొఫెసర్ హరగోపాల్ ను అరెస్టు చేయడం ప్రశ్నించేవారిని అణగదొక్కడమేనని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన మేధావులు ఇప్పటికైనా భ్రమలు వీడి ప్రజల పక్షాన నిలబడాలని కోరారు. ప్రొఫెసర్ హరగోపాల్ అరెస్టును తీవ్రంగా ఖండించారు.

'డయాలసిస్ కేంద్రం ఏర్పాటుపై హర్షం'

నవతెలంగాణ - ఆత్మకూరు

మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్, ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు కృషి చేసినా గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలుపుతూ.. ఎన్నో ఏళ్లగా ఈ ప్రాంత ప్రజలు ఇక్కడ డయాలసిస్ సెంటర్ లేనందువలన సుదూర ప్రాంతాలకు వెళ్లి హైదరాబాద్,మహబూబ్ నగర్,,కర్నూల్ వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రయాసలకు నోచుకోని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనే విషయాన్ని గుర్తు చేస్తూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి దృష్టికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారి దృష్టికి తీసుకెళ్ళి జీ.ఓ .201 ద్వారా ఆత్మకూరు ప్రజల చిరకాల కోరిక అయిన డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేసిన గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలుపుతూ రేపు జరగబోయే 50 పడకల ఆసుపత్రి భూమి పూజకు రావాల్సిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ గారి పర్యటన అనివార్య కారణాల వలన వాయిడవేయడం జరిగింది. త్వరలోనే మంత్రి పర్యటన వివరాలు తెలియజేయడం జరుగుతుంది. అదేవిధంగా 26 నుంచి ప్రారంభమయ్యే 4 పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమనికి సంబంధించి రేపటి నుంచి జరిగే గ్రామ సభల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో ఆత్మకూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు నల్గొండ శ్రీను, ఆత్మకూరు మండల అధ్యక్షులు రాయచూరు పరమేష్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు రహమతుల్లా ,యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు తులసి రాజు యాదవ్ , మొట్లంపల్లి మాజీ సర్పంచ్ నాగన్న, జూర్యాల మధు, , తిప్పడం పల్లి రాజు, ఆరేపల్లి యువజన నాయకులు రవి , గణేష్ పాల్గొన్నారు.

బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి

నవతెలంగాణ వీపనగండ్ల

.బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఈఓ నరసింహ అన్నారు మండల పరిధిలోని తుంకుంట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను వ్యవసాయ పనులకు, గొర్రెలకు మేకలకు కాపర్లుగా పంపవద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలని సూచించారు పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు దుస్తులు ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుందన్నారు ఈనెల 25 వరకు బడిబయట ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రంగవరం గ్రామంలో బడి బయట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ సీఆర్పీ నాగరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

ఎస్పీ ప్రజావాణికి 11 ఫిర్యాదులు



నవతెలంగాణ - వనపర్తి

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం చేపట్టిన ప్రజా వాణికి జిల్లా నలుమూలల నుంచి 11 ఫిర్యాదుల అందాయని ఎస్పీ రావుల గిరిధర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 11 మంది ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్‌ల ఎస్సైలకు, సీఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేసినప్పుడు తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. భూమికి సంబంధించిన ఫిర్యాదులు నాలుగు, పరస్పర గొడవలకు సంబంధించి ఐదు, భార్యాభర్తల ఫిర్యాదులు రెండు వచ్చినట్లు పేర్కొన్నారు.

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- డ్రోన్ పరికరంతో వరి నాటు..
- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి, ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ - మదనాపురం

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. మదనపురం మండలం రామన్ పాడ్ గ్రామంలో డ్రోన్ ద్వారా ప్రయోగాత్మకంగా పొలంలో వరి విత్తనాలు వెదజల్లే విధానాన్ని ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డితో కలిసి పరిశీలించి ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వరి నాట్లు రైతులకు భారంగా మారాయని, నాట్లు వేయడానికి కూలీలు దొరకని పరిస్థితి నెలకొందన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను రప్పించి ఎక్కువ డబ్బులు చెల్లించినా నాటు వేయడానికి కూలీలు దొరకని పరిస్థితి నెలకొన్న తరుణంలో డ్రోన్‌తో వరినాటు విధానానికి ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు మొట్టమొదటిసారిగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో మదనపురం మండలం రామన్‌పాడు గ్రామంలో శ్రీకారం చుట్టడం అభినందనీ యమన్నారు. ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. రైతులకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరతో పాటు రూ.500ల బోనస్ ఇవ్వడం జరిగిందని, 26న రైతు భరోసా వేస్తామని తెలియజేశారు. వ్యవసాయ నిపుణుల విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలో డ్రోన్లు ఆపరేట్ చేస్తున్న యువకులకు తన సొంత నిధులతో లైసెన్స్ ఇప్పించేందుకు సిద్ధమని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల భవనాలు ప్రారంభం..

- చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



నవతెలంగాణ - మదనాపురం

బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను అతలాకుతలం చేసినా పరిస్థితిని చక్కదిద్దుకుంటు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మదనపురం మండలం ద్వారక నగర్,శంకరమ్మ పేట గ్రామాలలో నూతన గ్రామ పంచాయతీ భవనాలను ప్రారంభించి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తామని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అన్నారు. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభలలో ఇందిరమ్మ ఇండ్లకు, రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈ నెల 26 రిపబ్లిక్ డే నుంచి రూ.12000 రూపాయలను , రైతు భరోసా వేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12000 వేలను అందజేస్తున్నట్లు తెలిపారు.అదేవిదంగా నెల్విడి స్టేజి వద్ద కొన్నూర్ గ్రామానికి చెందిన చెన్నయ్య టీ స్టాల్ ను ప్రారంభించి మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆయా గ్రామాల లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అబ్రహాం లింకన్,మండల అభివృద్ధి అధికారిణి ప్రసన్న కుమారి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మండల కాంగ్రెస్ నాయకులు, యువకులు,రైతులు, చెక్కుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

పలుగురాళ్లగుట్టపై కవాతు నిర్వహిస్తాం

- పెద్దగుట్టను చెరబట్టిన ఆంధ్ర కాంట్రాక్టర్లను తరిమికొడదాం
- వైశాఖపూర్ పెద్దగుట్టను సందర్శించిన బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

నవతెలంగాణ - పెబ్బేరు



గత ప్రభుత్వంలో మైనింగ్ పనులను దక్కించుకొని ప్రజలకు వ్యతిరేకంగా పనులు చేస్తున్న ఆంధ్ర కాంట్రాక్టర్లను తరిమికొడదామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం పెబ్బేరు మండలం వై శాఖాపూర్ గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు.. ఆ గ్రామ శివారులోని పలుగురాళ్ల మైనింగ్ గుట్టను ప్రజలతో కలిసి సందర్శించారు. గుట్టపై రాళ్లను తవ్వుతున్న యంత్రాలు పనులు చేస్తున్న ఎస్వీఆర్ సిబ్బందిని అనుమతులపై ఆరా తీశారు. అనుమతులు చూపించడంలో నిర్లక్ష్యం చేయడంతో మైనింగ్ అధికారులతో ఫోన్లో మాట్లాడగా అనుమతులపై సమాధానం దాటవేయడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విలేకరులతో రాచాల యుగంధర్ గౌడ్ మాట్లాడుతూ పలుగురాళ్ల గుట్ట పశువులకు గొర్రెలకు, మేకలకు ఆధారంగా ఉంటుందని పనులు ప్రారంభమైనప్పుడే ప్రజలు నిరసన వ్యక్తం చేశారని, కానీ పనులు తీసుకున్న ఎస్.వీ.ఆర్ కాంట్రాక్టర్ గ్రామస్తుల ఆందోళన పట్టించుకోకుండా ఎదేచ్ఛగా భారీ యంత్రాల సహాయంతో బ్లాస్టింగ్ చేసి గుట్టను తవ్వి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. బ్లాస్టింగ్ చేయడంతో ఇండ్లు దెబ్బతినడమే కాకుండా సమీప పొలాలలో రాళ్లు మట్టి పడి పంటలకు ఇబ్బంది కలగడంతో పాటు రైతులు సైతం బిక్కు బిక్కు మంటు పొలాల దగ్గరకు వెళున్నారన్నారు.ప్రజలకు రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న అడిగే నాధుడు కరువయ్యాడని, సాధించుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నాయకులు ఉమ్మడి రాష్ట్రంలో జరిగినట్లుగానే ఆంధ్ర కాంట్రాక్టర్లు దోపిడీకి పాల్పడడం చూస్తే వాటా ఉన్నట్లు అర్థమవుతుందన్నారు. గత పాలకుల తప్పిదాలను ప్రజా ప్రభుత్వం చేయడం సహించరానిదన్నారు. వనపర్తి ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కాంట్రాక్టు రద్దు చేయించి ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్వీఆర్ కాంట్రాక్టును రద్దు చేసుకోవాలని, మొండికేసి పనులు చేస్తే బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పలుగురాళ్ల గుట్టపై కవాతు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభిని, జిల్లా మైనింగ్ అధికారి గోవిందరాజులను కలిసి తాటిపాముల గ్రామంలో ఆర్ బీ ఆర్ క్రషర్ యాజమాన్యం చేస్తున్న బ్లాస్టింగ్ వల్ల దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించాలని, అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రజలను కాపాడాలని వినతి పత్రాలు అందజేశారు. స్పందించిన కలెక్టర్ వెంటనే తాటిపాముల గ్రామాన్ని సందర్శించి ప్రజలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్నగౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, పెద్దమందడి మండల అధ్యక్షుడు అన్నెల రమేష్ సాగర్ నాయకులు రాఘవేందర్ గౌడ్, గౌతమ్ శంకర్, దేవర శివ, మ్యాదరి రాజు, వసంత చారి, నాగరాజు యాదవ్, గ్రామస్తులు సంద కేశవులు, ఎనుముల మన్యం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలన్ని ప్రభుత్వ హత్యలుగా కనిపిస్తున్నాయని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆదిలాబాద్, జోగులాంబ గద్వాల జిల్లాలలో చోటు చేసుకున్న రైతు ఆత్మహత్యలపై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో వరుసగా ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, అందులో ఒక రైతు ఏకంగా బ్యాంకులోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని గుర్తు చేశారు. అవి మరవక ముందే ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలోని జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండలకేంద్రంలో బొంకూరు శేఖర్ రెడ్డి అనే మిర్చి రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం కలిసిందని పేర్కొన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించకుండా రాథోడ్ గోకుల్, శేఖర్ రెడ్డిలను ప్రభుత్వమే ఆత్మహత్యలకు పురిగొలిపిందని ఆరోపించారు. పంట పెట్టుబడికి డబ్బులు లేక, పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, ప్రభుత్వ పంటల కొనుగోళ్లు లేక రైతులు అప్పుల పాలవుతున్నారని పేర్కొన్నారు. పదేళ్ల కాలంలో రూ.4.5 లక్షల కోట్లతో కేసీఆర్ వ్యవసాయ రంగానికి చేయూత అందించారని తెలిపారు. నేరుగా రైతుల ఖాతాలకు రూ.73 వేల కోట్లు 11 విడతల్లో రైతుబంధు కింద జమ చేశారన్నారు. అబద్దపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలో వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఆత్మవిశ్వాసంతో తలెత్తుకుని తిరుగుతున్న రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిందన్నారు. ఏడాదిలో 400 కు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడులో రైతు శేఖర్ రెడ్డి మరణం పట్ల ఆయన సంతాపం ప్రకటించారు.

నేటినుంచి గ్రామసభలు : ఎంపీడీఓ

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మంగళవారం నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీరామ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆరేపల్లి, బాలకిష్ట పురం ,దేవరపల్లి, గుంటిపల్లి, కతేపల్లి, ములమల్ల, బుధవారం జూరాల, మోట్లంపల్లి, పిన్నంచెర్ల రేచింతల ,తిప్పడంపల్లి, గురువారం మేడేపల్లి , తూం పల్లి, గ్రామాలలో గ్రామసభలు ఉంటాయని ,వీటికి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు ,రెవెన్యూ సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

ఎమ్మెల్యేకు 10వార్డు ప్రజల కృతజ్ఞతలు



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రం, మున్సిపాలిటీ పరిధిలోని నాగవారం 10వ వార్డులో బోర్ వేయించిన స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డికి వార్డు కౌన్సిలర్ జయసుధ మధుసూదన్ గౌడ్ లతో పాటు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక కౌన్సిలర్ సమక్షం లో నూతన ఎస్సీ కమ్యూనిటీ నిర్మించాడని, భవనం దగ్గర బోర్ వేయించాలని ఎమ్మెల్యేను కోరిన వెంటనే స్పందించి బోరు బావి తవ్వించడం జరిగిందని పేర్కొన్నారు. బోరు ప్రారంభం కార్యక్రమం లో కౌన్సిలర్ జయసుధ, మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎం. నాగేశ్వర్, భాస్కర్ రెడ్డి, గంధం విజయ్, మండ్ల వెంకటయ్య, ట్రాక్టర్ ఆంజనేయులు, హమాలీ సంఘం సభ్యులు , మహిళా సంఘం మహిళలు , గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హతలను బట్టి ఆర్టిజెన్స్‌ను కన్వర్షన్ చేయాలి

- యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు రామకృష్ణ
- విద్యుత్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

నవ తెలంగాణ- వనపర్తి



విద్యుత్ సంస్థల్లో 20 వేల మంది ఆర్టిజన్స్ నీ అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రామకృష్ణ డిమాండ్ చేశారు. విద్యుత్ కార్మికులను కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టిన నేపథ్యంలో వనపర్తి సర్కిల్ ఆఫీస్ లో సోమవారం టీవీఏసి జేఏసీ నాయకులు అనంద్ గౌడ్, రామ్, రమణ, నరహరి,అశోక్ లు రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ దీక్షలకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు లైన్మెన్ బీ. రామకృష్ణ నాయకులకు పూలమాలలు వేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఆర్టిజన్స్ దాదాపుగా 15 , 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారన్నారు. ఆర్టిజన్స్ అందరు స్కిల్డ్ వర్క్ విధానంలో పని చేస్తున్నారన్నారు. వారందరినీ చదువు అర్హతలను బట్టి విద్యుత్ సంస్థలలో రెగ్యులర్ చేయాలని కోరారు. ఈ న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని కోరుతూ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బాలరాజు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల సన్నాహక సమావేశం

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నుంచి గ్రామాలలో నిర్వహించే గ్రామ సభల గురించి సనాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీరామ్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామసభలలో ప్రభుత్వ సూచించిన విధంగా నిర్వహించాలని సూచించారు. మంగళవారం ఆరెపల్లి, బాలకిష్ట పూర్ ,దేవరపల్లి ,గుంటిపల్లి గ్రామాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలరాజు, ఏవో వినయ్ కుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

దుప్పల్లిలో ఘనంగా కందూర్ల ఉత్సవాలు

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలం దుప్పల్లి గ్రామంలో అత్యంత భక్తి శ్రద్దలతో సోమవారం నాడు కులమతాలకతీతంగా భక్తులు ఎంతో ఘనంగా మహబూబ్ సుభాని కందూర్ల ఉత్సవాలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా దర్గాకు మలిదా, చదర్,పూలమాలలతో మొక్కుబడులు సమర్పించి కందూర్లు చేశారు.ఈ ఉత్సవ కార్యక్రమంలో బంధువుల ప్రీతితో పండుగ వాతావరణం నెలకొల్పింది.నియోజకవర్గంలోని ఆయా పార్టీల నాయకులు దర్గాను సందర్శించి మొక్కులు చెల్లించారు.నియోజకవర్గ నేత మందడి సరోజ్ రెడ్డి మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఫిబ్రవరి 5న దేశవ్యాప్త నిరసనలు

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పి సురేష్

నవతెలంగాణ- వనపర్తి

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తక్షణమే లేబర్ కోడ్ లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5వ తేదీన భారత దేశవ్యాప్తంగా కార్మిక నిరసన కార్యక్రమానికి యావత్ కార్మిక వర్గం శ్రీకారం చుట్టాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి పీ.సురేష్ అన్నారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నేతృత్వంలో రూపొందించిన 2025 వాల్ క్యాలెండర్‌ను సోమవారం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంఘాలు అనేక పోరాటాలు చేసి బ్రిటిష్ కాలం నుంచి ఇప్పటివరకు సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను బీజేపీ సర్కార్ నాలుగు కోడ్ లుగా విభజించి 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని ఫలితంగా కోటానుకోట్ల కార్మిక వర్గం అనేక హక్కులకు సంక్షేమాలకు దూరమయ్యే ప్రమాదం దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు సవరణ చేయాల్సి ఉండగా దానికి విరుద్ధంగా కనీస వేతనాలను కుదించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బ్రాంచ్ ఏఐటీయూసీ యూనియన్ నేతలు కార్మికులు గంజి శీను, నరసింహ, దర్గా స్వామి,కుమార్, అంజనేయులు,శ్రీకాంత్,శివ, మహేందర్, ప్రవీణ్, బాను, అనిల్, రవి కిషోర్, రహేళమ్మ, భాగ్యమ్మ, చెన్నమ్మ ప్రమిల తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని

పంచాయతీ కార్యదర్శికి వినతి

నవతెలంగాణ - వీపనగండ్ల

మండలంలోని గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఎస్ ఆంజనేయులు, బాలయ్య రామస్వామి మహిళలు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో ఎన్నో ఏళ్ల నుంచి పూరి గుడిసెల్లో మట్టి మిద్దెలో నివాసం ఉండడం జరుగుతుందని రెండు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని మొదటగా అర్హులైన పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు.కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు

- వనపర్తి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్

నవ తెలంగాణ - వనపర్తి



అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొకే వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పథకం, రైతు కూలీలకు ఇందిరా ఆత్మీయ భరోసా పథకంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కూడా జనవరి 26 నుంచి ప్రారంభించనున్నారు. పాత రేషన్ కార్డులను రద్దు చేయడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హాయంలో పాత రేషన్ కార్డులలో పది సంవత్సరాల నుంచి పిల్లల పేర్లు నమోదు చేయడం జరగలేదన్నారు. ఇప్పుడు పిల్లల పేర్లను నమోదు చేసుకొని అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కల్పించి ందన్నారు. కులగణన ఆధారంగా రేషన్ కార్డుల ప్రక్రియ జరుగుతుందన్నారు. లిస్టులో పేర్లు లేకపోతే ప్రజలు ఆందోళన చెందవలసిన పనిలేదన్నారు. వనపర్తి జిల్లా మండలాల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో త్వరలో జరగబోతున్న గ్రామసభలలో మళ్లీ దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన నమూనా అప్లికేషన్ ను ప్రభుత్వం విడుదల చేసిందని పేర్కొన్నారు.

ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ కృషి చేయాలి

-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి ప్రాంతంలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ఎంతో బాధ కలిగిస్తున్నాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవేదనపత్నం చశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను కల్వకుర్తిలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో పాటు స్థానిక సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాగూర్ బాలాజీ సింగ్ తో పాటు మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తదితరు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చిరాని డ్రైవింగ్ తో రోడ్లపైకి వచ్చి ప్రమాదాల బారిన పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ హత్య కేసులలో 40 మంది చనిపోతే రోడ్డు ప్రమాదంలో దాదాపు 184 మంది చనిపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు.

యువత నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలి

- కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున
- కళాశాల ఉత్తమ విద్యార్థి అవార్డు అందజేత..

నవతెలంగాణ -కల్వకుర్తి

యువత విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సిఐ నాగార్జున సూచించారు. పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, మై భారత్ జిల్లా యువజన క్రీడా సర్వీసులు శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో సోమవారం జరిగిన యువత నాయకత్వం మరియు సమాజ అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వివేకానందుడు చెప్పిన మాటలు అయన జీవిత చరిత్ర యువతకు ఆదర్శమని, ప్రతి ఒక్కరు సమాజం పై అవగాహన పెంచుకోవాలన్నారు. సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ యువత మద్యం,మత్తు పదార్థాలకు బానిస కావొద్దు అని ఉన్నత చదువులు చదివి సమాజానికి ఉపయోగపడాలి అని ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమల్లో పాల్గొనాలి అని ముఖ్యంగా గ్రామీణ యువత చదువుతో పాటు క్రీడలు,ఏఐ టెక్నాలజీ పై దృష్టి సాధించాలి అని సూచించారు. అనంతరం కళాశాలలో ఉత్తమ విద్యార్థి వెంకటేష్ కు అవార్డు ప్రధానం చేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామ్ రెడ్డి ,వైస్ ప్రిన్సిపాల్ వేణు,లెక్చరర్స్ సదానందం గౌడ్, రమాకాంత్, బీమేష్,రాజేష్, శ్రీనివాస్,లక్ష్మీకాంత్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ -కల్వకుర్తి

పట్టణంలోని శుభం ఫంక్షన్ హాలులో పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా జరుపుకున్నారు. 2008 -09విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన వారందరూ ఒకచోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. దాదాపు 15 ఏళ్ల క్రితం పదవ తరగతి పూర్తి చేసుకుని వివిధ రంగాలలో స్థిరపడిన వారందరూ ఒకచోట కలుసుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. అనంతరం విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులు యుగంధర్, సలీం, మురహరి, కృష్ణ కుమార్, పద్మ, రమాదేవి లను పూర్వపు విద్యార్థులు పడకంటి వెంకటేష్, శివాజీ, క్రాంతి, మణికంఠ, పర్వతాలు, జావిద్ తదితరులు ఘనంగా సన్మానించారు.

జొన్నల బొగుడలో రైతు భరోసా సర్వే.

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని జొన్నల బౌడ గ్రామంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్ హాజరై యారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ రమేష్ నాయక్ మాట్లాడుతూ సాగుకు యోగ్యమైన భూములను పరిశీలించారు. భూములకే రైతు భరోసా వర్తిస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పై దృష్టి సారించి ఎంపికలో పారదర్శకత ఉండే విధంగా అధికారుల బృందం సర్వే నిర్వహిస్తుందని ఆయన అన్నారు. అగ్రికల్చర్ ఏ ఈ ఓ ముజీబ్, ఫీల్డ్ అసిస్టెంట్ భద్రాచలం, మాజీ ఎంపీటీసీ బద్య నాయక్, గోపాల్ నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ డివిజన్ అధ్యక్షులుగా కాళ్ళ ప్రసాద్

నవతెలంగాణ - తిమ్మాజీపేట

మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాగర్ కర్నూల్ డివిజన్ కమిటీని సోమవారం జిల్లా కేంద్రంలోని ఎన్నుకున్నారు.నాగర్ కర్నూల్ డివిజన్ అధ్యక్షులుగా కాళ్ళ ప్రసాద్ ఉపాధ్యక్షులుగా బాకీ బాలస్వామి డి సుభాషిని, ఎస్ సంతోషమ్మ, ప్రధాన కార్యదర్శిగా ఎల్ల పోగు లక్ష్మణ్ కోశాధికారిగా బాల లక్ష్మయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గా మిద్దె పరుశురాం కార్యదర్శులుగా కుసునూరు నాగభూషణం, మిద్దె సైదులు, నల్లగంటి, కురుమూర్తి, జంగం శ్రీనివాసులు. కార్యవర్గ సభ్యులుగా, టి రామకృష్ణ, పి శంకర్ పాండు పర్వతాలు, శంకర్, రాధాకృష్ణ గౌరవ సలహాదారులుగా డొక్క కురుమయ్య పగిడాల భగవంతు వడ్డేమాన్, విష్ణుమూర్తి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మయ్య డాక్టర్ దశరథ్ డాక్టర్ నారాయణ బాలస్వామి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం.

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన పోలే లక్ష్మయ్య మృతి చెందాడు ఈ విషయం తెలిసిన వెంటనే పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ప్రధాన అనుచరుడు మడ్డి ఇమాన్ గౌడ్ 5000 రూపాయలను దహన సంస్కారాల కోసం నగదును అందజేసి మానవత్వం చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుట్ట రాములు,అబీబ్, ఎండి నిరంజన్, నరేంద్ర చారి,మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు పుట్ట రమేష్, జానకి రాములు, వడ్డే వెంకటస్వామి, గ్రామ మాజీ సర్పంచ్ లచ్చ గౌడు,ఆజం,వడ్డే లింగస్వామి, మారేడు నారాయణ, షబ్బీర్, బడే పాషా, పుట్ట చిన్నయ్య, బొల్లె ఉదయ్ కుమార్, బొల్లె వెంకటయ్యా బొల్లె నిరంజన్, బొల్లె నరసింహ, దాసరి కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు పాల దిగుబడి పెంచి..

ఆర్థిక అభివృద్ధి కృషి చేయండి..

నవతెలంగాణ వెల్దండ

రైతులు తమ పాల దిగుబడిని పెంచి వారి కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటుగా ఉండాలని వెల్దండ పశు వైద్యాధికారి శ్యాంసుందర్ అన్నారు. సోమవారం వెల్దాన్న మండలం పరిధిలోని బొల్లంపల్లి గ్రామంలో టీ ఎస్ ఎల్ డి ఏ ఆధ్వర్యంలో పశువుల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని డాక్టర్ శ్యాంసుందర్ ప్రారంభించి పశువుల కు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను రైతులకు అందజేశారు. అనంత్ అంతకుముందు గ్రామంలో పాల ఉత్పాదనలు అభివృద్ధి సాధించిన రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్,విజయ డైరీ అధ్యక్షులు కానుగుల యాదయ్య, రమేష్ , పాడి రైతులు శవ్వ మల్లేష్ , చోప్పరి రమేష్, వెంకటయ్య పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, వెంకన్న,నరసింహ, ఫనిందర్ రెడ్డి, గోపాలమిత్ర సూపర్వైజర్ లక్ష్మయ్య, గోపాల మిత్రులు విజయేందర్, బాలు పాల్గొన్నారు.

వంద సంవత్సరాలుగా ప్రజల కోసం పనిచేస్తున్న సీపీఐ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

సీపీఐ వంద సంవత్సరాలలోకి అడుగుపెట్టిన సందర్భంగా తిమ్మాజిపేట మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సీపీఐ జెండాను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలనరసింహ ముఖ్యఅతిథిగాజరై జెండాను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం పేద ప్రజల బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నుదన్ను నిలిచి ఇందిరమ్మ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు పేదలకు ఆదుకోవడానికి భూమి, ఇండ్లు నిర్మించి ఇవ్వడంలో సిపిఐ పాత్ర ప్రధాన పాత్ర వహించిందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేద కూలీలకు చేతినిండా పని ఉండాలని జాతీయ ఉపాధి హామీ పథకం వందరోజుల పని దినాన్ని కల్పించాలని కొట్లాడి సాధిందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఖాజా మైనుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మారేడు శివ శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశమల్ల శివ కృష్ణ, యాదయ్య, సిపిఐ గ్రామ నాయకులు రాములు, ఆంజనేయులు, హమాలీ రాములు, వెంకటయ్య, కంపెనీల శ్రీరాములు, జంగయ్య, గోపాల్ నాయక్, వివిధ గ్రామాల సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తలకు నెలకు 18 వేల రూపాయలు ఇవ్వాలి

- రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్

నవతెలంగాణ - తెలకపల్లి



ఆశా కార్యకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్ అన్నారు.సోమవారం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 21న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ఆశా కార్యకర్తలు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆశ వర్కర్లకు నెలకు 18000 రూపాయల వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి సంవత్సరం దాటిన వాటి అమలు కోసం చర్చించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ధర్నాకు అధిక సంఖ్యలో ఆశా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కురువమ్మ ,భారతి చంద్రకళ ,మాధవి తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ -కల్వకుర్తి

ఈనెల 24 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి పర్వతాలు కోరారు. మండలం మొకురాల గ్రామ కమిటీ సమావేశం సోమవారం క్రమంలో జరిగినది.సమావేశానికి జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి 25వ తేదీ నుండి 28 వరకు సిపిఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డి లో జరుగుతున్నాయని మొదటి రోజు జనవరి 25వ తేదీన సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు ఈ మహాసభకు పొలిటి బ్యూరో సభ్యులు బృందాకారత్ బీవీ. రాఘవులు, గారు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పాల్గొని ప్రసంగిస్తారని బహిరంగ సభ సందర్భంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు మహాసభలకు పార్టీ సభ్యులు సానుభూతిపరులు వ్యవసాయ కార్మికులు, రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా తెలిపారు .అనంతరం గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో మహాసభల పోస్టర్ను పార్టీ కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంజనేయులు గ్రామశాఖ కార్యదర్శి పరమేష్ ,మండల నాయకులు సిద్దయ్య పార్టీ సభ్యులు ఎల్లయ్య, వెంకటయ్య, హుస్సేన్ ,మల్లయ్య ం పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ మండలం, రామాపురం గ్రామం లో సిపిఎం శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శివ వర్మ మాట్లాడుతూ ఈనెల జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరగబోయే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్,



బీవీ రాఘవులు,, విజయ్ రాఘవన్ పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి రాజు, చందు, శివ, వెంకటస్వామి, వెంకటయ్య కురుమయ్య, మదిలేటి, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు రాష్ట్ర నాలుగవ మహాసభల సందర్భంగా 25 వ తేదీన నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో మహాసభల గోడ పత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు.వివక్ష అంటరానితనం అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నికరబద్ధంగా నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం



అందాలని రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని భూమి లేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని బహుజనులకు జనాభా ప్రాతిపాదిక నిధులను కేటాయించి వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ మహాసభలకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు గారు సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని అన్నారు.25వ తేదీన ఐబీ నుండి ప్రజా ప్రదర్శన ప్రారంభమై సంగారెడ్డి పట్టణ పురవీధులలో ప్రజా ప్రదర్శన చేస్తూ పీఎస్ఆర్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. ఈ బహిరంగ సభకు నాగర్ కర్నూల్ జిల్లాలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ మండల నాయకులు తిమ్మస్వామి,రాజు,ముత్తయ్య, బాబు, రాజు,ఆదిలక్ష్మి,గుండమ్మ, వెంకటమ్మతదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం
- జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లోజనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈనెల 26న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అందుకు అవసరమైన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సంబంధిత శాఖ అధికారులతో అదనపు కలెక్టర్లు, ముందస్తుగా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు, పి అమరేందర్, దేవ సహాయం, మాట్లాడుతూ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జరుపుకునే జనవరి 26 రిపబ్లిక్ డే అత్యంత వైభవంగా నిర్వహించాలని , ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను లబ్ధిదారులకు అందించే విషయంపై సిద్ధంగా ఉండాలన్నారు, సమగ్ర సమాచారంతో రిపబ్లిక్ డే ఇన్విటేషన్ కార్డ్స్ తయారు చేయాలని కలెక్టరేట్ ఏవో ను ఆదేశించారు శాఖల వారీగా చాపట్టబోయే కార్యక్రమాలపై కార్యాచరణ ముమ్మరం చేయాలన్నారు త్రాగునీరు, శానిటేషన్, మున్సిపల్ కమిషనర్ చర్యలు చేపట్టాలన్నారు ముఖ్య ప్రణాళికాధికారి, జిల్లా పౌర సంబంధాల అధికారి సమన్వయంతో ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాల పై ప్రాధాన్యతనిస్తూ , నూతన పథకాలు ఆమలను పరిగణలోకి తీసుకోవడంతో పాటు శాఖల వారి సమగ్ర సమాచారం తో సిద్ధంగా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా 108 అంబులెన్స్ సిద్ధం చేసుకోవడంతో పాటు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు, ప్రభుత్వ శాఖల, శకటాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు, జిల్లా విద్యాశాఖ ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు రూపొందించాలన్నారు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాల అందించే విషయంలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో ఆర్థిక అభివృద్ధి, సామాజిక అభివృద్ధి, సుపరిపాలన, విధుల యందు చిత్తశుద్ధి సంబంధిత అంశాలలో ప్రథమ స్థానంలో ఉన్న ఉద్యోగులను మాత్రమే ఎంపిక చేయాలన్నారు, అగ్నిమాపక శాఖ , పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన పెంపొందించే కార్యక్రమాలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో చంద్ర శేఖర్ , సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం.

నవ తెలంగాణ- వంగూర్

వంగూరు ఆమనగల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామం రైతు వేదికలో ఈనెల 21న ఉచిత మేఘ వైద్య శిబిరం నిర్వహిస్తునమని ఆమనగల్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి క్లబ్బు పి ఆర్ ఓ ఎం ఏ పాష తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో కంటి. దంత విద్య ఆరోగ్య సమస్యలతో పాటు అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. పోల్కంపల్లి పరిసర చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విజయవంతం వారు కోరారు.

నేడే గ్రామసభ

నవతెలంగాణ- కోడేరు



మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ దగ్గర మంగళవారం ఉదయం 9 గంటలకు గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన వారు ఈ సభలో తమ ధ్రువ పత్రాలను సమర్పించి సంక్షేమ పథకాలను పొందాలన్నారు వాటిలో భాగంగ రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డుల గురించి గతంలో ప్రజా పాలనకు దరఖాస్తు చేసుకొని వారు ఇప్పుడు ప్రజాపాలనకు దరఖాస్తు పెట్టుకోవచ్చు ఇంటి ఉచిత కరెంటు గురించి/ 500 కు ఉచిత గ్యాస్ సిలిండర్ దరఖాస్తు పెట్టుకోవచ్చునుఅని తెలిపారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండలం పరిధిలోని మారేడు మాన్ దినే గ్రామానికి చెందిన పెబ్బేటి చెన్నమ్మ ఈశ్వరయ్య, కుమారుడు రాము అకస్మాత్తుగా ఫిట్స్ వచ్చి మరణించాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ జెడ్పీటీసి మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్ గ్రామానికి వెళ్లి సంఘటన గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని మృత నీ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అలాగే దహన సంస్కారాల కోసం కుటుంబ సభ్యులకు 10000 రూపాయలను అందజేశారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వీరపాగ అరవింద్ , మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పెబ్బేటి చిన్న బాలయ్య , ఫారెస్ట్ పోడు భూముల అధ్యక్షుడు అంబోతు రాజు,తెలుగు సంఘం అధ్యక్షుడు పెబ్బేటి రేణయ్య , పెబ్బేటి మోహన్ , మాజీ వార్డ్ మెంబర్ దాసర్ల శివ , మేకల శంకరయ్య,పెబ్బేటి పెద్ద నరసింహ ,చెనమోని సతీష్ , జెట్టిశంకర్, బడే రాజు,భీమ్లా నాయక్ , బోధస్ వెంకటయ్య , కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

గంట్రావుపల్లి గ్రామంలో ముక్త్ భారత్ అభియాన్.

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

అయుష్మక మాన్ భారత అభియాన్ 100రోజుల కార్యక్రమము లో భాగంగా సోమవారం గంట్రావ్ పల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో టిబి పేషంట్స్ కు అవగాహన సదస్సు నిర్వహించి, గ్రామంలో పరీక్షలు నిర్వహించగా 16 మంది వద్దాశాంపిల్స్ తీసుకోవడం . ఇట్టి వారి శాంపిళ్లను జిల్లా కేంద్రానికి పంపడం జరిగిందని మండల సిహెచ్ఓ వెంకట్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంఎల్ హెచ్ పి స్వప్న. ఏఎన్ఎంలు ల వినోద.మణెమ్మ ఆశాలు రేవతి. ఉమ. శంకరమ్మ. సుమలత.నిరంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాగు భూములకే రైతు భరోసా వర్తిస్తుంది. : అడిషనల్ కలెక్టర్





పెద్దకొత్తపల్లి : సాగు చేసే భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ అమరేందర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోనిలోని సాతాపూర్ గ్రామంలో మరొక్కసారి ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ జాయింట్ కలెక్టర్ అమరేందర్ హాజరయ్యారు. అధికారుల పరిధిలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సాగు చేస్తున్న భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుంది మరియు ఇండ్లు లేని నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ జరుగుతుందని, కలిగిన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు, మహిళలకు సంబంధించిన స్కీం ల వర్తిస్తాయని ఆయన తెలిపారు. అలాగే ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు లేని వారు ఉంటే ఈనెల24 వ తారీకు రోజు జరిగే గ్రామసభలో వీరు కొత్త రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివరాజేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ నాయకులు అడిషనల్ కలెక్టర్ అమరేందర్ ను శాలువా కప్పి సన్మానించి పూల బొక్కేను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జె. కే మోహన్.మండల వ్యవసాయ అధికారి శిరీష.గ్రామ కార్యదర్శి కృష్ణ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివరాజేశ్వరరావు మండల సీనియర్ నాయకులు గోపాలరావు, గ్రామ మాజీ సర్పంచ్ కోళ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్.కుందేళ్ళ నగేష్.బోయ కుర్మయ్య.బెల్లే రాముడు. బోడ శేషయ్య.బెల్లే మల్లేష్. సాయి గౌడ్.దౌడ రవి.దౌడ రాజు.నెం శ్రీశైలం.కురుమయ్య . బోయ రాజు. ఎస్ మల్లేష్. సౌట విష్ణు.రమేష్ . శంకర్. హన్మంతు.ఖాసీం .గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ ఆంజనేయులు. ఏఈఓ వినోద్. తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ రూరల్: నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో గల చింతలపల్లి గ్రామంలో రైతు భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాల కోసం క్షేత్రస్థాయిలో సర్వే జరుగుతుండడంతో చింతలపల్లి గ్రామానికి వెళ్లి నాగర్ కర్నూల్ జిల్లా జాయింట్ కలెక్టర్ అమరేందర్ సర్వే చేస్తున్న అధికారులను విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రతి అంగుళాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి సాగుకు ఆమోదయోగ్యం కానీ భూములను మరియు నిజమైన రేషన్ కార్డు లబ్దిదారులను గుర్తించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ నాయక్, తాసిల్దార్ విష్ణువర్ధన్ రావు, ఏ వో చిన్న హుస్సేన్ యాదవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరుకూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం..

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో ని ఎస్సీ కాలనీలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సోమవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చేర్క రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కసిరెడ్డి నారాయణరెడ్డి తోనే కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కల్వకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వర్గ భేదం లేకుండా అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే ఆయన ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యాదయ్య మిల్క్ సెంటర్ అధ్యక్షులు బాలయ్య , ముత్యాలు , బాలకృష్ణ , భీమరాజు ,జంగయ్య , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వాలి : బీఎంపీ

నవతెలంగాణ -తాడూర్



ఎలాంటి నిబంధనలు లేకుండా అర్హులందరికీ ఆత్మీయ భరోసా ఇవ్వాలి.ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కి బిఎంపి ఆధ్వర్యంలో వినతి.తాడూరు మండల కేంద్రంలో బహుజన్ ముక్తి పార్టీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచికుళ్ళ రాజేష్ రెడ్డి కి వినతి పత్రం సోమవారం ఇచ్చారు. .ఈ సందర్భంగా బిఎంపి పార్లమెంట్ ఇంచార్జ్ గద్దం విజయ్ ఎమ్మెల్యే తో మాట్లాడుతూ గ్రామసభలో "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా " ద్వారా ఇచ్చే 12 వేలను వ్యవసాయ కూలీలందరికీ ఎలాంటి నిబంధనలు లేకుండా ఇవ్వాలని కోరారు.చాలా మంది ఉపాధి పనిలో 20 రోజుల కంటే తక్కువ పని చేసిన కూలీలు ఉన్నారని కొత్త నిబంధనలు వల్ల వీరికి అందకుండా నష్టం జరుగుతుందన్నారు. వీరందరినీ గ్రామ సభలో అర్హులుగా గుర్తించాలని కోరారు.అదే విధంగా రాష్ట్రం ఒక ఎకరం లోపు భూమి ఉన్న పేద వ్యవసాయ కూలీలు 24.57లక్షల మంది కూలీలు ఉన్నారని రైతు భరోసా ద్వారా కాకుండా ఆత్మీయ భరోసా ద్వారా 12 వేలు ఇవ్వాలని తెలిపారు.ఇట్టి విషయాన్ని చర్చిస్తామని ఎమ్మెల్యే రాజేష్ గారు సానుకూలంగా స్పందించారు. ఇట్టి పోరాటానికి మండల కాంగ్రెస్ నాయకులు సంద మల్లయ్య,జిల్లా కొత్త శ్రీనివాస్ సంఘీభావం తెలుపుతూ ఎమ్మెల్యే తో చెప్పారు.బిఎంపి నాయకులు కల్మూరి వెంకటేష్ గ్రామ ప్రజలు ఉన్నారు ,

కార్యకర్తలే నా బలం : ఎమ్మెల్యే



నవతెలంగాణ- తెలకపల్లి

కార్యకర్తలే నాకు కొండంత బలం వారే కాంగ్రెస్ పార్టీకి బలగమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వేలమా ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డితో సమావేశంలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ రోజు మీ వల్లనే నేను ఇక్కడ మీ ముందు ఎమ్మెల్యే గా ఉన్నాననిప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఒక్కో సైనికుడిలా పని చేసి నా గెలుపునకు కృషి చేశారని అన్నారు.కార్యక్రమంలో నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు, వైస్ ఛైర్మన్ జంగయ్య,సింగిల్ విండో వైస్ ఛైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, ఆర్టీఏ జిల్లా మెంబర్ గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుమిత్ర, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెల్కపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య , పర్వత్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతగా అభివృద్ధి

నవతెలంగాణ -తాడూ ర్



రైతాంగానికి పెద్దపీట - ఎమ్మెల్యే నాగర్ కర్నూల్ సోమవారం తాడూర్ మండల కేంద్రంలో మండలానికి సంభందించిన 21 మంది రైతులకు ప్రభుత్వ సబ్సిడీ కింద మంజూరు అయిన స్ప్రింక్లర్లను ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతాం గానికి పెద్ద పీట వేస్తుందని, ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రుణ మాఫీ కింద 24 వేల కోట్ల రూపాయలు వెచ్చిం చిందని, సన్న వడ్లకు బోనస్ ఇచ్చిందని, ఎలాంటి షరతులు లేకుండా రైతుల నుండి ధాన్యం కొనుగులు చేసిందన్నారు. వ్యవసాయ యాంత్రీకరణను రైతాంగానికి మరింత దగ్గర చేయడానికి ప్రయత్నిస్తుందని, ఇంకా ఈ నెలలోనే రైతు భరోసా కింద ఒక్కో ఎకరానికి ఏడాదికి 12వేల రూపాయలు జమ చేయబోతుంది.కార్యక్రమంలో సంబధిత అధికారులు, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమణ రావు గారు, తాడూర్ మండల ఛైర్మన్ రామచంద్రా రెడ్డి గారు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వినోద్ గారు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర బహిరంగసభను.. జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోవింద్‌రాజ్



నవతెలంగాణ - మక్తల్

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా ఈ నెల 25వ తేదీన సంగా రెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గోవింద్ రాజ్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం మక్తల్ మండల కేంద్రంలోని దాసర్‌దొడ్డి గ్రామంలో మహాసభల పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అసమానతలు లేని సమా జం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమేనని అన్నారు. పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని, రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని , భూమి లేని వారందరికీ భూ పంపిణీ చేయాలని , సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేస్తున్న సీపీఐ(ఎం) పార్టీకి ప్రజలు అండగా నిలబడాలని కోరారు. ఈ మహాసభలకు సీపీఐ(ఎం) పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందా కారత్, బీవీ రాఘవులు సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని అన్నారు. ఈ నెల 25 నుంచి 28 వరకు 4 రో జుల పాటు మహాసభలు జరుగుతాయని, ఈ మహాసభలలో గత పోరా టా లను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలి పారు. 25వ తేదీన సంగారెడ్డి పట్టణంలో పీఎస్ఆర్ గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం వెంటనే ప్రారంభిం చాలన్నారు. ఈ బహిరంగ సభలో మక్తల్ మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కో రారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి అశోక్, శివప్ప, ఎల్లప్ప, అంజప్ప, శంకరప్ప, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ కృష్ణంరాజు



నవ తెలంగాణ - ఊట్కూర్

సైబర్ నేరాల పట ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని, అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, రోడ్డు భద్రత నియమాలు విధిగా పాటించాలని ఎస్ఐ కృష్ణంరాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని పెద్ద జట్రం గ్రామంలోని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, మహిళల రక్షణ చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా రక్షణ , ర్యాగింగ్/ ఈవ్ టీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాలు, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సెల్ ఫోన్ వల్ల ఏర్పడే అనార్థాలపై వివరించారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత తమ బాధ్యత అని, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువు కుంటే భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. చదువుపై శ్రద్ధ వహించాలని, సెల్ ఫోన్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని, సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉందన్నారు.విద్యార్థి దశ చాలా కీలకం అని, కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలపై చట్టాలలో మహిళల రక్షణ కు పెద్దపీట వేయడం జరిగిందని అన్నారు. అలాగే మీ ఇండ్లలో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని తల్లిదండ్రులు, విద్యార్థులు సూచించాలని అన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కృష్ణంరాజు , పోలీసులు, ఉపాధ్యాయులు , విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన దేవాలయ ప్రారంభోత్సవానికి .. మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం



నవ తెలంగాణ - ఊట్కూర్

బీరలింగేశ్వర నూతన దేవాలయం ప్రారంభోత్సవానికి రావాలని ఆదివారం రాత్రి తెలంగాణ రాష్ట్ర మక్తల్ తొలి శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు తిరుపతి గౌడ్ , లింగప్ప , రాజప్ప , సురేందర్ రెడ్డి , మల్లేష్ , నితీష్ కుమార్‌లతో పాటు గ్రామస్తులు సోమవారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఊట్కూరు మండలంలోని కొల్లూర్ గ్రామంలో వచ్చే నెల 3న సోమవారం గోటూరు లింగేశ్వర స్వామి దేవాలయ కుంబాభిషేకంనకు, గణపతి, కాశీ విశ్వనాథ స్వామి, నందీశ్వర ధ్వజస్తంభం, శికర కలశప్రతిష్ఠాపన మహోత్సం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎంపీడీవోకు సన్మానం

నవ తెలంగాణ - ఊట్కూర్

నారాయణపేట జిల్లా మండల అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులుగా ఊట్కూర్ ఎంపీడీవో ధనంజయ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల కాం గ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీఓను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌నాయకులు మాట్లాడుతూ ఎంపీడీవో మరిన్ని ఉన్నత స్థానాలకు ఎదిగి ప్రజాసేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, ఓ బ్లా పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, మోహన్ రెడ్డి , ఎల్కోటి లక్ష్మీకాంత్‌రెడ్డి, కొక్కుశంకర్, దత్తు , మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణికి 25 ఫిర్యాదులు



నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ శాలం, ఆర్డీవో రామచందర్ నాయక్, ఏవో జయసుధ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలోపు ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలి

- నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి
- ఇందిరమ్మ మోడల్ హౌస్‌కు భూమిపూజ

నవతెలంగాణ - మరికల్

ఇల్లు మంజూరైన నాటినుంచి.. ఏడాదిలోపు ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మోడల్ హౌస్ నమూనాను సోమవారం మరికల్ మండల కేంద్రంలోని రైచూర్ రోడ్డు,167 జాతీయ రహదారి వెలుపల నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. శంకుస్థాపన చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి తక్కువ 75 గజాలు స్థలం ఉండాలని 400 స్క్వేర్ ఫీట్లు ఉండాలని, వీటి కన్నా తక్కువ ఉంటే ఇందిరమ్మ ఇళ్లకు అనర్హులని అన్నారు. 75 గజాల కన్నా ఎక్కువ ఉన్నవారు అర్హులని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. దశలవారీగా పేమెంటు, ఇవ్వడం జరుగుతుందని, మొదట దశ బేస్మెంటుకు రూ.1,00,000లు, స్లాబ్ లెవల్‌కు రూ.1,25,0000, నాలుగు దశలకు, మొత్తం పేమెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంకు 3,500 ఇండ్లు లబ్దిదారుల ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. నిరుపేదలకు గ్రామసభలో 21 తారీకు నేటి నుంచి నాలుగు రోజుల పాటు గ్రామసభలో నిర్వహిస్తారని తెలిపారు. గ్రామ సభలను విజయవంతం చేయాలని కోరారు. మొదటి విడత స్థలం వారు పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఎంపిక చేస్తారని అన్నారు. రేషన్ కార్డులు, లేనివారు గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి డీఈ హరికృష్ణ, తహసీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో కొండన్న, ఏపీవో పావని, ఆర్ ఐ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు హరీష్, మండల అధ్యక్షులు బీ. వీరన్న, ఉపాధ్యక్షులు అంజిల్ రెడ్డి, ధన్వాడ సింగల్ విండో అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ మేళా నాయకురాలు వినతమ్మ, కే అంజనేయులు, రాకుండా మాజీ సర్పంచ్ నరహరి, రాజు, జనార్ధన్, రాయుడు, ఎల్ రాములు, రామన్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు చెన్నయ్య సీమ గోపాల్, యువక మండల మాజీ అధ్యక్షులు మల్లయ్య,ట్రైసన్ రఘు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవ తెలంగాణ - ఊట్కూర్

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరూ అధైర్యపడవద్దని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో గ్రామ సభ టీం సభ్యుల సన్నాహక సమావేశానికి కలెక్టర్ హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంగళవారం నుంచి జరిగే గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,రేషన్ కార్డులు, రైతు భరోసాకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాలను చదివి వినిపించి, ఈ జాబితాలో పేర్లు రానీ లబ్ధిదారులు ఎవరైనా ఉంటే, గ్రామసభలో వారి నుంచి దరఖాస్తు తీసుకోవాలని సూచించారు. ఇది నిరంతర ప్రక్రియ అని గ్రామ సభకు హాజరు కాని వారు ఎవరైనా ఉంటే మండల కేంద్రంలో ఉండే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాలపై గ్రామసభలలో సమగ్రంగా వివరించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామసభలో ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని, గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను ఒక రిజిస్టర్లో నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామసభ అనంతరం తదుపరి డాటా ఎంట్రీ చేయించాలని ఆదేశించారు . ఈ సమావేశానికి తహసీల్దార్ చింతా రవికుమార్, ఎంపీడీవో ధనంజయ గౌడ్, వ్యవసాయ శాఖ ఈవో గణేశ్ రెడ్డి, ఎంపీఓ, రాజు , వివిధ గ్రామాల కార్యదర్శులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేటి నుంచి గ్రామసభలు : కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

మంగళవారం నుంచి జనవరి 24వరకు గ్రామ సభల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయడం జరిగినదని, దరఖాస్తు తీసుకుంటామని, లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని, జిల్లా ప్రజలు సహకరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు చేరేల పటిష్ట కార్యాచరణ అమలు చేస్తున్నట్లు, అందుకు ఈ నెల 16 నుంచి 20 తేదీ వరకు క్షేత్ర స్థాయిలో దరఖాస్తులు పరిశీలన చేయడం జరిగిందని, 21 జనవరి నుంచి 24 జనవరి వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు సహకరించాలని కోరారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం నుంచి ప్రారంభించనుందని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా పంట వేసిన, వేయకపోయినా అందుతుందని, రైతులు అనవసర అపోహలు పెట్టుకోవద్దని, రైతు భరోసా పథకానికి ఎటువంటి పరిమితులు లేవని, వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రూ. 12 వేలు పెట్టుబడి సహాయం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నట్లు, ఒక్కో విడతకు రూ.6 వేల చొప్పున రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించనుందని, 2023 - 24 సంవత్సరానికి ఉపాధి హామీ క్రింద పని చేసిన భూమి లేని రైతు కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని అన్నారు. జిల్లాలో 20 రోజులు ఉపాధి హామీ కూలీలు గా పని చేసిన కార్మికుల జాబితాను తీసుకొని ఆధార్ కార్డు ట్యాగ్ ప్రకారం పరిశీలిస్తూ భూమిలేని కుటుంబాలను ఎంపిక చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా సొంత భూమి ఉండి ఇండ్లు లేని కుటుంబాల జాబితాను సిద్ధం చేశామని, గ్రామ సభలో అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభలో అర్హుల జాబితా గ్రామాల వారీగా సిద్ధం చేసిన తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభల్లో ఇచ్చిన దరఖాస్తులను కూడా పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. కుటుంబంలో విభజన అయిన వారు కొత్త కార్డు కావాలని తీసుకున్న దరఖాస్తును పరిశీలిస్తామన్నారు.గతంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలిస్తామని తెలిపారు. ఇదివరకు ఎప్పుడూ దరఖాస్తు సమర్పిం చక పోయిన గ్రామాల్లోకి వచ్చే అధికారులకు దరఖాస్తులు ఇవ్వాలని సూచిం చారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సంబంధిత గ్రామ పంచాయతీ కార్యద ర్శులను, ఎంపీడీఓలను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

నేడు అప్పక్‌పల్లి టు పేటకు పాదయాత్ర

నవ తెలంగాణ - నారాయణపేట

ఆశావర్కర్లకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలోనే ఫిక్స్ వేతనం రూ.18 వేలు నిర్ణయించి అమలు చేయాలని కోరుతూ నారాయణపేట మండల పరిధిలోని అప్పక్ పల్లి నుంచి నారాయణపేట జిల్లా కలెక్టరేట్ వరకు మంగళవారం ఆశాకార్యకర్తలు మహా పాదయాత్ర ఉంటుందని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జీ.వెంకట్రామ రెడ్డి, బాల్‌రామ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి తెలిపారు. సోమవారం నారాయణపేట జిల్లా ఆస్పత్రిలోని పీపీ యూనిట్ సూపర్‌వైజర్ సబిత రాణికి నారాయణపేట డీఎం హెచ్వో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పనికి తగ్గ పారితోషికం అంటూ కేవలం రూ. 9,750 మాత్రమే ఆశాలకు నెలకు చెల్లిస్తున్నారని, ఈ పారితోషికంతో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలు చేసిన గత ప్రభుత్వం ఆశాల వేతనం పెంచలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశాలకు కనీస వేతనం రూ. 18 చేస్తామని ఎన్నికల మెనిఫెస్టోలో పేర్కొన్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశాలకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని కోరారు. ఆశలకు ఫిక్స్ వేతనంతో పాటు రూ.50 లక్షల రూపాయల ఆరోగ్య భీమా, రూ.5 లక్షలతో రిటైర్మెంట్ బెనిఫిట్ , పెన్షన్స్ సౌకర్యాలను కల్పించాలని కోరుతూ జరుగు మహా పాదయాత్రలో జిల్లాలోని అన్ని ప్రథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ) ఆశాకార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు శ్రీదేవి, రేణుక, విజయలక్ష్మి, మమత,నర్సమ్మ, రమాదేవి, భాగ్యమ్మ, నర్మద, రషీద తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

నవతెలంగాణ - మక్తల్

మక్తల్ నియోజకవర్గంలోని మక్తల్, ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు కృషి చేసినా గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలుపుతూ ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలు ఇక్కడ డయాలసిస్ సెంటర్ లేనందువలన సుదూర ప్రాంతాలకు వెళ్లి హైదరాబాద్, మహబూబ్ నగర్, రాయచూరు, కర్నూల్ వంటి ప్రాంతాలకు వెళ్లి వ్యయ ప్రయాసలకు నోచుకోని తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనే విషయాన్ని గుర్తు చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లి జీఓ నెం.201 ద్వారా మక్తల్, ఆత్మకూరు ప్రజల చిరకాల కోరిక అయిన డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు ద్వారా ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేసిన గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలుపుతూ రేపు జరగబోయే 150 పడకల ఆసుపత్రి భూమి పూజకు రావాల్సిన ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ పర్యటన అనివార్య కారణాల వలన వాయిడవేయడం జరిగిందని తెలిపారు. 26 నుంచి ప్రారంభమయ్యే 4 పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమనికి సంబంధించి మంగళవారం నుంచి జరిగే గ్రామ సభల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేవిధంగా కృషి చేయాలని అధికారులను, కాంగ్రెస్ పార్టీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి మక్తల్ పట్టణ అధ్యక్షులు ఎ.రవి కుమార్, గాయత్రి అనిల్ కుమార్, గడ్డం రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ స్టార్స్ హైస్కూల్‌లో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో లిటిల్ స్టార్ హై స్కూల్ మాజీ కరస్పాండెంట్, జిల్లా సాధన సమితి కన్వీనర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ కీ. శే.డా.వగ్గు మనోహర్ గౌడ్ 67వ జయంతిని పురస్కరించుకొని పి.ఉమా మనోహర్ గౌడ్ లిటిల్ స్టార్స్ హై స్కూల్ కరస్పాండెంట్, వి.కిరీటి గౌడ్ లిటిల్ స్టార్స్ హై స్కూల్ చైర్మన్, పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే పాఠశాలలో విద్యార్థులు చిన్న వయసులోనే ఎన్నో రకాలుగా తయారుచేసిన వివిధ ప్లాంట్లను చూసి సంతోషం వ్యక్తం చేశారు. ముందుగా పాఠశాల స్థాపించిన కీ.శే. డాక్టర్ మనోహర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా సాధనలో ఎనలేని కృషి చేశారని జిల్లా కోసం జిల్లా సాధన సమితి కో చైర్మన్ రఘువీర్ యాదవ్, నాగరావు నామాజీ, జిల్లా సాధన సమితి నాయకులు చేసిన కృషి ఫలితమే పేట జిల్లా ఏర్పడినదని అన్నారు. జిల్లా సాధన కోసం పట్టణంలో కులాలకు మతాలకు అతీతంగా ఎక్కడలేని విధంగా పార్టీలకు అతీతంగా జిల్లా సాధనకు ప్రతి ఒక్కరూ పండగలు వచ్చిన కూడా వ్యాపార సముదాయాలు బంద్ చేసి ప్రతి ఒక్కరూ పేట జిల్లా కోసం పాటుపడ్డారని అన్నారు. వి.మనోహర్ గౌడ్ జ్ఞాపకాలు చిరస్థాయిగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట పుర చైర్ పర్సన్, ఏఎంసీ చైర్మన్ ఆర్.శివ రెడ్డి, పుర కౌన్సిలర్లు, జిల్లా సాధన కోసం పాటుపడిన నాయకులు, పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పట్టణ ప్రజ లు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంపె దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలని నిరసన



నవతెలంగాణ - నారాయణపేట

అయ్యప్ప మాలలో ఉన్న విద్యార్థికి కాలు తాకినదనే నెపంతో రంగారెడ్డి జిల్లా జెడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు కంబలి రాములు పై విచక్షణా రహితంగా భౌతిక దాడి కి పాల్పడుతూ విద్యార్థితో సహా ఇతరుల కాళ్లను ప్రధానోపాధ్యాయులుచే ముక్కించడం అమానవీయ ఘటన మాత్రమే కాకుండా రాజ్యాంగ ఉల్లంఘనగా భావిస్తూ దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఉపాధ్యాయ సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం జెడ్‌పీహెచ్ ఎస్ క్యాతన్‌పల్లిలో ఉపాధ్యాయులు మధ్యాహ్నం విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలలో ఉపాధ్యాయులు విద్యార్థులందరిని సమానంగానే చూస్తారని , తరగతి గదిలో సహృద్భావన సామరస్య వాతావరణంలో విద్యాబోధన అభ్యాస కార్యక్రమాలు జరగడానికి ఉపాధ్యాయులకు పూర్తి రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బీ. సత్యనారాయణ, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్య దర్శి రెడ్డప్ప, జిల్లాఉపాధ్యక్షులు వెంకటప్ప, దశరథ్ ఉపాధ్యాయులు దత్తాత్రి, కృష్ణ, కవిత, ఈ.బాల రాజ్, కే. బాల రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే చర్యలు తప్పవు : షీ టీం



నవ తెలంగాణ - ఊట్కూర్

మహిళలు, అమ్మాయిలను వేధిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని షీ టీం పోలీసులు అన్నారు. సోమవారం మండ లంలోని బిజ్వార్ గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగంతో ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షలు, లీడర్షిప్ లక్షణాలు, క్రమ శిక్షణ, గుడ్ టచ్ బ్యాడ్‌టచ్ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు పాఠశాల, కళాశా లలో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుందన్నారు ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398కి సమాచారం అందించాలని సూచించారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూ రంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవే ర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుందని, అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యా నాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులకు పేరు తీసుకు రావాలని కోరారు.విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండా లంటే ప్రతి రోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగు తుందన్నారు. ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందు తాయ న్నారు. ప్రతి ఒక్కరూ లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు చెన్నయ్య, భరోసా టీమ్ దేవి, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నేటినుంచి గ్రామసభలు : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ఈనెల మంగళవారం నుంచి 24 వరకు అన్ని గ్రామాలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డ్ సభలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బీ.ఎం. సంతోష్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ పథకం అమలు జరిగే విధంగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ప్రజలు ఆందోళన చెందకుండా వచ్చిన అధికా రులకు తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ప్రభుత్వ నిబం ధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అందజేస్తున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. గ్రామసభల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యానికి తావులేకుండా జాగ్రత్తగా ప్రక్రియను నిర్వహించాలన్నారు. ప్రభుత్వ నిబం ధనలను కచ్చితంగా పాటిస్తూ ఎలాంటి అపోహలకు తావు లేకుండా ప్రజల నుండి సజావుగా దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఆదేశించారు.

కందుల కొనుగోలు కేంద్రాలను.. ఏర్పాటు చేయాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా వ్యాప్తంగా రైతులు పండించిన కంది పంటను కొనుగోలు చేసేందుకు వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో కందుల కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2024-25 వానకాలం సీజన్లో రైతులు పండించిన కందులను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు. జిల్లాలోని ఆలంపూర్, వడ్డేపల్లి, అయిజ, పుటాన్ దొడ్డి, గద్వాల మార్కెట్లలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.జిల్లాలో ముందుగా బుధవారం అలంపూర్, వడ్డేపల్లి మార్కెట్లలో కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కందులను కొనుగోలు చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 7,550/- చొప్పున కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు నాణ్యమైన కందులను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, మార్క్ ఫెడ్ డీఎం గౌరీ నగేష్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్,ఎస్‌డబ్ల్యూసీమేనేజర్‌ఉపేందర్,వివిధ శాఖలఅధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు పోరాడుదాం

- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామేశ్వరమ్మ



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు పోరాటాన్ని కొనసాగిద్దామని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామేశ్వరమ్మ పిలుపునిచ్చారు. లక్ష డప్పులు-వెయ్యి గొంతులు రాష్ట్ర కోఆర్డినేటర్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్‌చార్జీ డప్పు స్వామి కళాబృం ఆదివారం గద్వాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళాకారుల సేవలు మరువలేనివి, వెలకట్టలేనివి అని అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు.. లక్ష డప్పులు-వెయ్యి గొంతులు చైతన్య ప్రచార రథం సోమవారం గద్వాల పట్టణంలోని గంజిపేటకు చేరుకుంది. ఎస్సీ వర్గీకరణ పై ఆటపాట ద్వారా అవగాహన కల్పిస్తూ, ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లోని అంబేద్కర్ సచివాలయం ఎదుట లక్ష డప్పులు.. వెయ్యి గొంతులు మహాకళా ప్రదర్శనకు భారీ ఎత్తున ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ డప్పును కొనుక్కొని హైదరాబాద్ నగర నడిబొడ్డులో మాదిగ దండోరా శబ్దాలు వినిపించాలన్నారు. అనంతరం డప్పుల ప్రదర్శనతో బయలుదేరి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్ గంజిపేట శంకర్, జిల్లా అధ్యక్షులు పోగుల రాజేష్, సీనియర్ నాయకులు అశోక్, కన్న, మాజీ జడ్పిటిసి భాస్కర్, పరశురాముడు, రంజిత్, నందు, రాజేంద్ర, బైని పరుశరామ్, ఆనంద్, తిమోతి, వంశీ, జమ్మన్న గంజిపేట యువత, ప్రజలు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే.. విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

- ప్రజాసంఘాల నాయకులు



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

చదువుల తల్లి సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్. కేశవ్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. గద్వాల పట్టణం లోని పాత బస్టాండ్ వైఎస్సార్ విగ్రహం దగ్గరలో బహుజనులకు చదువు నేర్పిన చదువుల తల్లి సావిత్రిభాయి పూలే విగ్రహాన్ని, ప్రజా గాయకులు, ప్రజా యుద్దానౌక, బహుజన మేధావి, తెలంగాణ సాధన కర్త గద్దర్ విగ్రహాన్ని కూడా పెట్టడానికి కౌన్సిల్‌లో తీర్మానం చేసి పంపాలని గద్వాల అఖిలపక్షం, ప్రజా సంఘాలు, బహుజన రాజ్య సమితి, కుల సంఘాల తరపున వినతి పత్రం అందజేశారు. అదేవిదంగా జనవరి 31 గద్దర్ జయంతిలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల పక్ష కమిటీ అధ్యక్షులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, బహుజన రాజ్య సమితి నాయకులు ఎం. వాల్మీకి, వినోద్ కుమార్, పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎక్బాల్ పాషా, బీఆర్ ఎస్ నాయకులు కోళ్ల ఉసేన్, మైనార్టీ నాయకులు అతికూర్ రహిమాన్, సాధత్, ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకులు సంకర ప్రభాకర్, బహుజన సేన దానయ్య, సీపీఐ నాయకుడు ఆశన్న, సామాజిక కార్యకర్త కిష్టన్న, హనుమంతు, బుడకల ప్రకాష్, కవి, రచయిత రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

విరసం సభలను విజయవంతం చేయండి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఫిబ్రవరి 8,9 తేదీల్లో కర్నూల్‌లో జరుగబోయే విరసం రాష్ట్ర స్థాయి సభలూ సాహిత్య పాఠశాలను విజయవంతం చేయాలని విరసం కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సారంగ పాణి, శంకర ప్రభాకర్, నాగార్ దొడ్డి వెంకట్ రాములు, అబ్దుల్ బాబు, వినోద్, సుభాన్, పల్లయ్య, ఇక్బాల్ పాషా, రంగన్న, ఆశన్న, హన్మంతు, రేవతి, కృష్ణయ్య, డీ. హన్మంతు, అతిఖుర్ రోహిమాన్, రోహిమతుల్ల పాల్గొన్నారు.



సత్వరమే ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

- కలెక్టర్ బీ.ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ప్రజల నుంచి స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులకు సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి (45) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ్ రావు లతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను ఎప్పటికి అప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఐక్యతకు ప్రతీక సీఐటీయూ

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటస్వామి, వీవీ నరసింహ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మిక వర్గ సమస్యలపై రాజీ లేని పోరాటాలను రూపొందించి కార్మిక వర్గ ఐక్యతకు సీఐటీయూ ప్రతీకగా నిలిచిందని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సీఐటీయూ)జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ.వెంకటస్వామి , వీవీ నరసింహ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీఐటీయూ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గ దృక్పథంతో ప్రతి సంవత్సరం ఉద్యోగ, కార్మిక దాతల సహకారంతో క్యాలెండర్ వేస్తున్నామని అన్నారు. అనైక్యంగా అవిచ్చినంగా ఉన్న కార్మికులను సంఘటితం చేసి వారిలో చైతన్యాన్ని తీసుకువచ్చి రాజీలేని సమరశీల పోరాటాలు సీఐటీయూ చేస్తున్నదని అన్నారు. దశాబ్దాల నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక వర్గ హక్కులను పునరుద్ధరించాలని, ఆ దిశగా కార్మిక వర్గాన్ని చైతన్యవంతం చేసి పోరాట స్ఫూర్తిని రూపొందించిందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులను కార్మిక వర్గానికి తెలియజేసి ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేస్తుందని పేర్కొన్నారు. కార్మిక వర్గానికి క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని నేర్పడమే కాక జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనే ధైర్యాన్ని అందించే సీఐటీయూ నేర్పుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది మధుసూదన్‌బాబు మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాలు వేగవంతమైన తర్వాత కార్మిక సంఘాల అవసరం పెరిగిందని , కార్మికులు సంఘాలలో చేరి హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. సీఐటీయూ సంఘం కార్మిక వర్గ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించడమే కాక మతోన్మాద వ్యతిరేక పోరాటాలను విస్తరించి నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను రూపకల్పన చేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని అన్నారు. అలాంటి కార్మిక సంఘాన్ని కార్మిక వర్గం ఆదరించాలని కోరారు. సీఐటీయూ క్యాలెండర్‌కు సహకరించిన ఉద్యోగ కార్మిక వర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఘట్టన్న ,


సివిల్ సప్లై యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శివకృష్ణ , భవన నిర్మాణ కార్మిక సం ఘం జిల్లా ఉపాధ్యక్షులు సీతారాం , వ్యవసాయ కార్మిక సం ఘం నాయకులు ప్రభుదాస్ , ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద , వెంకటేష్ , భీమన్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

38 మొబైల్ ఫోన్లు రికవరీ.. బాధితులకు అందజేత : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజలు తమ మొబైల్ దొంగళించబడిన లేదా మిస్సింగ్ అయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేస్తే పోలీస్‌లు సాంకేతికతను ఉపయోగించి వాటిని ఛేదించడం జరుగుతుందని ఎస్పీ టి . శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని గ్రివెన్స్ హల్ లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 38 మంది బాధితుల ఫోన్లను ఆయా స్టేషన్ లలో సీ ఈ ఐ ఆర్ పోర్టల్ విధులు నిర్వహించే సిబ్బంది సోమవారం ఎస్పీ చేతుల మీదుగా బాధి తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొబైల్ దొంగలించబడిన, మిస్సింగ్ అయిన ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జాగ్రత్తగా ఉంచుకోవడంలో నిర్లక్ష్యం చేయ కూడదని, వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ లేదా ఈ సీఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయా లన్నారు. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని నేరస్తులు దొంగలించిన మొబైల్ ఫోన్లను దుర్వినియోగం చేసే అవకాశం ఉన్నందున అప్ర మత్తంగా ఉంటూ వెంటనే సీ ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. మొత్తం 38 ఫోన్ లను నూతన టెక్నాలజీ ఐటీ కోర్ నుంచి ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగిందనీ, అందుకు కృషి చేసిన ఐటీ కోర్ ఎస్ఐ రజిత , అన్ని పోలీస్ స్టేషన్ లలో సీఈఐఆర్ పోర్టల్ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అధికారులను ఎస్పీ అభినందించారు. మొబైల్స్ అందుకున్న బాధితులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలి యజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వై.మొగిలయ్య, గద్వాల్, ఆలంపూర్, శాంతి నగర్ సీఐలు టీ . శ్రీను, రవి బా బు, టాటా బాబు, ఐటీ సెల్ ఇన్‌చార్జి ఎస్ఐ రజిత పాల్గొన్నారు.



పకడ్బందీగా ప్రీ ఫైనల్ .. పరీక్షలను నిర్వహించాలి

- ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఎం. హృదయ రాజు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్‌ను ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎం.హృదయ రాజు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సోమవారం తనిఖీ చేశారు. పరీక్ష హాల్లో సందర్శించి విద్యార్థులు పరీక్షలు రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వీరన్నతో, అధ్యాపకులతో ఆయన మాట్లాడుతూ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి విద్యార్థి అన్ని పరీక్షలకు హాజరయ్యే విధంగా చూడాలని సూచించారు.

కేసుల ఛేదనకు అన్ని కోణాలలో అన్వేషించాలి

- ఎస్పీ టీ . శ్రీనివాసరావు ఐపీఎస్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రతీ గ్రామాన్ని పోలీస్ అధికారులు సందర్శించి గ్రామాలలో పూర్తి స్థాయిలో నిఘా ఉంచడం ద్వారా ఎప్పటికప్పుడు నేరాలకు సంబంధించిన సమాచారం ముందస్తుగా తెలుసుకోవాలని ఎస్పీ టీ శ్రీనివాసరావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లోని సమావేశ హల్‌లో పోలీస్ అధికారులతో ఎస్పీ నెలవారి నేర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్ ల వారీగా గత నెలలో నమోదైన కేసులు, యూఐలో ఉన్న కేసులను పరిశీలించారు. అందుకు సంబంధించి కేసు దర్యాప్తులో పారదర్శకంగా విచారణ చేపట్టాల్సిన అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేందుకు అవకాశం ఉన్నందున ప్రతి గ్రామాన్ని పోలీస్ అధికారులు వారానికి ఒకసారి సందర్శించి పూర్తి స్థాయిలో నిఘా ఉంచాలన్నారు. గ్రామాలలో సమస్యలు సృష్టించే వారిని ముందుగానే గుర్తించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ఎక్కువ మంది పబ్లిక్‌తో పోలీస్ అధికారులు కాంటాక్ట్ కావడం ముందస్తు సమచారం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంగళవారం నుంచి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, ఇతర పథకాలకు ఎంపిక చేసేందుకు ఆయా శాఖల అధికారులు గ్రామ సభలు నిర్వహిస్తారని ఆ సభలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఇసుక, పీ. డీ. ఎస్ రైస్ అక్రమ రవాణా, పేకాట జరగకుండా పకడ్బందీ గా నిఘా ఉంచి పట్టుకొని కేసులు నమోదు చేయాలన్నారు.నమోదైన పోక్సో కేసులలో 60 రోజుల లోపు విచారణ పూర్తి చేసి చార్జీ షీట్ వేయాలని అన్నారు. ప్రాపర్టీ నేరాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, కేసుల చెదనలో అన్నీ కోణాలలో అన్వేషించాలని అన్నారు. హై వే పెట్రోలింగ్ అధికారులు జాగ్రత్తగా ఉండాలనీ, ఇతర రాష్ట్రాలలో జరిగినట్లు ఏటీఎం దొంగతనాలు, తదితర రాబరీ లాంటివీ జరగకుండా పూర్తి నిఘా ఉంచాలని సూచించారు. పాత కేసులను పెండింగ్ ఉంచకుండా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని అన్నారు. సంక్రాంతి సందర్భంగా జాతీయ రహదారి గుండా , క్రిస్మస్, న్యూ ఇయర్ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించిన బందోబస్తు నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆపరేషన్ స్మైల్, షీ టీమ్ నిర్వహణను పరిశీలించారు. జిల్లా లో విస్తృతంగా తనిఖీలు చేపట్టి చిన్నారులను గుర్తించాలని, షీ టీం కళాశాల,పాఠశాల లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఇన్‌చార్జి ఎస్ఐకి సూచించారు. రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల సైబర్ వారియర్స్ ప్రజలకు అవగాహన కల్పించాలని, ఫిర్యాదు అందిన వెంటనే కేసులు నమోదు చేయాలని అన్నారు. నమోదైన సైబర్ నేరాలలో పుట్ ఆన్ హెూల్డ్ చేసినా అమౌంట్‌ను కోర్టు అనుమతి ద్వారా బాధితులకు అందజేయాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పనిచేయని సీసీ కెమెరాలను పునరుద్ధరించాలని, కమ్యూనిటీ పోలీసింగ్ లో బాగంగా మరిన్ని కొత్త కెమెరాల ఏర్పాటుకు ప్రజాలను ప్రోత్సహించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ లకు కొత్తగా వచ్చిన సిబ్బందికి ప్రజలతో ఎలా మాట్లాడాలో, ఎప్పుడైనా సమస్యలు తలెత్తినపుడు ప్రజలతో ఎలా వ్యవహరించాలో తెలుసుకునేలా వారికి స్వేచ్ఛను కల్పించాలని, తరచు గ్రామాలను సందర్శించేలా చేసి విధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో డీఎస్పీ వై.మొగిలయ్య, సాయుధ దళ డీ.ఎస్పీ నరేందర్ రావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ నాగేశ్వర రెడ్డి, గద్వాల్ ,ఆలంపూర్, శాంతి నగర్ సీఐలు టి.శ్రీను, రవి బాబు, టాటా బాబు, ఆర్ ఐ. వెంకటేష్, డీసీ ఆర్బీఎస్సై రజిత ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి మహర్షి ఆలయ నిర్మాణానికి విరాళం



నవతెలంగాణ - గట్టు

జమ్మిచెడులో నూతన వాల్మీకి మహర్షి గుడి నిర్మాణానికి జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతు నాయుడు రూ.30వేల నగదును విరాళంగా కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడికి కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మైనారిటీ నిరుద్యోగులకు శిక్షణ

- మైనారిటీ సంక్షేమ జిల్లా అధికారి రమేష్ బాబు

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మైనారిటీ నిరుద్యోగ యువతకు వివిధ ఉద్యోగాల పరీక్షలపై ఉచిత శిక్షణా తరగతుల దరఖాస్తుల గడువును 15 ఫిబ్రవరి 2025 వరకు పొడిగించినట్లు జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి ఎం.పీ. రమేష్‌బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ మైనారిటీస్ సంక్షేమ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత శిక్షణా తరగతులు గ్రూప్-I, II, III, IV, ఆర్ఆర్‌బీ ,ఎస్-ఎస్సీ, బ్యాంకింగ్ తదితర పరీక్షలపై నాలుగు నెలల పాటు ఉచిత శిక్షణా తరగతులు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల మైనారిటీ అభ్యర్థులు తమ సంబంధిత ధ్రువపత్రాలను జతచేసి దరఖాస్తులను ఫిబ్రవరి 15, 2025 సాయంత్రం 5 గంటలలోపు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ కార్యాలయం, రూమ్ నం. ఎఫ్-8, ఐడీఓసీ కాంప్లెక్స్, జోగుళాంబ గద్వాల వద్ద సమర్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

నేటినుంచి గ్రామసభలు

నవతెలంగాణ - గట్టు

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వీరభద్రప్ప పేర్కొన్నారు. గట్టు మండల కేంద్రంలోని సోమవారం కలెక్టర్ ఆదేశాల మేరకు.. పంచాయతీ కార్యదర్శులు, టీం లీడర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ , ఎంపీడీవో మాట్లాడుతూ గట్టు మండలంలోని మొత్తం 27 గ్రామ పంచాయతీలకు గాను ఏడు విభాగాలుగా విభజించారని, వాటిలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ స్పెషల్ అధికారులు విధిగా గ్రామసభల్లో పాల్గొనాలని సూచించారు. లేనిచో కలెక్టర్ ఆదేశాల మేరకు.. కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎటువంటి అవకతవకలకు జరగకుండా సక్రమంగా చూసుకోవాలని సూచించారు . ఆయనతో పాటు ఏపీవో స్వామి , ఎంపీడీవో చెన్నయ్య , వ్యవసాయ అధికారి హనుమంత్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



గొర్లకాపరిపై దాడికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్‌వీ జిల్లా కో ఆర్డినేటర్ కురువ పల్లయ్య



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

బింగిదొడ్డి గ్రామానికి చెందిన కురువ వెంకటేష్ పై ఉప్పరి విరుపాక్షి అనే వ్యక్తి దాడి చేసి రెండు గొర్రెలు చంపేసిన ఘటనలో ఎస్ఐ చర్యలు తీసుకోకుండా 8 రోజులు అయితే కూడా కేసును పట్టించుకోకుండా తప్పుదోవ పట్టిస్తున్నాడని గ్రామ సంఘం నాయకులు తీవ్రమైన ఆందోళన చెందుతున్న సందర్భంగా వారి పిలుపుమేరకు.. సోమవారం జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, పార్టీ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మత్తాలి, సుంకన్న మరియు గ్రామ సంఘం నాయకులు జిల్లా కేంద్రానికి చేరుకొని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘటన జరిగి ఎనిమిది రోజులు అయితే కూడా స్థానిక ఎస్సై పట్టించుకోకుండా దాడి చేసిన వ్యక్తి పైన చర్యలు తీసుకోకుండా జాప్యం చేయడం వల్ల బాధితుల పిలుపు మేరకు ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తక్షణమే రెండు రోజుల్లో ఆ వ్యక్తిని రిమాండ్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అక్కడే ఉన్న సీఐ రెండు రోజుల్లో ఆ వ్యక్తిని రిమాండ్ చేస్తాం బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. న్యాయ వ్యవస్థ అన్యాయం జరిగిన బాధితుల వైపున నిష్పక్షపాతంగా వ్యవహరిస్తేనే వ్యవస్థ పైన సామాన్య ప్రజలకు కూడా నమ్మకం ఉంటుందని అన్నారు. దాడి చేసిన వ్యక్తి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గట్టు తహసీల్దార్‌గా వీరభద్రప్ప



నవతెలంగాణ - గట్టు

గట్టు తహసీల్దార్‌గా వీరభద్రప్ప సోమవారం పదవీ బాధ్య తలు స్వీకరించారు. ఇటీవల రెండు రోజుల క్రితం గట్టు తహసీల్దార్ సరిత రాణి సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు.. గట్టు తహసీల్దార్‌గా వీరభద్రప్ప బాధ్యతలు స్వీకరిం చారు. ఈయన జిల్లా కలెక్టర్ కార్యాల యంలోని నుంచే గట్టు తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు, రైతులకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

అదనపు గదులకు భూమి పూజ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సర్వ శిక్ష అభియాన్ ద్వారా మంజూరైన 27 లక్షల రూపాయల నిధులతో అదనపు గదులు నిర్మించడానికి మండల కేంద్రంలో ఉన్న పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి రవీందర్ రెడ్డి లక్ష్మీనారాయణ లింగం మదవులు దామోదర్ రెడ్డి వెంకటయ్య భాస్కర్ గౌడ్ తదితరులు వున్నారు.

సంక్షేమ పథకాలు అందరికీ అందేనా ?

- సంక్షేమ పథకాల అందరూ.. ఆశలు
- అర్హత పొందే వారెందరో ?





నవతెలంగాణ - వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలో శనివారం తహసీల్దార్ కార్యాలయ సందర్శించి సంబంధిత శాఖ అధికారులతో సంక్షేమ పథకాల సర్వే పై ఆరా తీసి, గోవర్ధనగిరి లో చేపడుతున్న సర్వేను పరిశీలించి, రైతు భరోసా పథకం సంబంధించిన సాగుకు యోగ్యం కాని భూములు ఎన్ని గుర్తించారు వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఈ నాలుగు పథకాలపై మండల ప్రజలు ఆశలు పెట్టుకున్నారు అధికారులు ఆచి తూచి అర్హులను ఎంపిక చేసేందుకు వడపోత కొన సాగిస్తున్నారు ఈనెల 26వ తేదీన అర్హులైన రైతులకు ప్రతి సంవత్సరం ఎకరాకు 12000 చొప్పున నగదు జమ చేసే ప్రక్రియ మొదలుకానున్నది వానకాలం యాసంగి సీజన్లో చొప్పున నగదు అందుది వీపనగండ్ల మండలంలో 14 గ్రామపంచాయతీలో వానాకాలం ఖరీఫ్ సుమారు 22 వేల ఎకరాల్లో సాగు చేస్తున్నారు ప్రస్తుత యాసంగిలో ఎకరాల పదివేల సాగు చేశారు. 2024 యాసంగిలో సుమారు 12000 మంది రైతులకు రైతుబంధు సాయం అందిందని అధికారులు చెప్పిన సమాచారం. రేషన్ కార్డులు కోసం ప్రజా పాలనలో ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు వాటి వివరాలు మండల తాసిల్దార్ కార్యాలయంలో గాని ఎంపీడీవో కార్యాలయంలో గాని వివరాలు లేవని అధికారులు పొంతన లేని సమాధానాలు చెప్పడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏమో ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రజా పాలన నిర్వహించి దరఖాస్తులు చేసుకోమని ప్రచారం చేసింది కానీ తీరా దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తులు సమాచారం కూడా లేకపోవడం కొసమెరుగు అధికారుల పనితీరు ఏ విధంగా ఉందో అని పలువురు ప్రశ్నిస్తున్నారు. వందలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు మీ సేవలో రేషన్ కార్డుల కోసం అధికారులకు 290 దరఖాస్తులు అధికారులు చెబుతున్నారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం సుమారు 8000 పంది దరఖాస్తులు చేసుకోవడం జరిగింది చిన్నంబాయి మండలంలో వర్షాకాలంలో ఖరీఫ్ సీజన్లో 17000 వేల ఎకరాలలో మినుములు, వరి వేరుశనగ మిర్చి, పెసలు కందులు పలు రకాల పంటలు సాగు చేయడం జరిగింది. యాసంగిలో ఎనిమిది వేల ఎకరాలు వివిధ రకాల పంటలు సాగు చేయడం జరిగింది 2024 యాసంగిలో 27 3931 ఎకరాలలో 10 896 మంది రైతులకు రైతుబంధు రావడం జరిగింది చిన్నంబాయి మండలంలో సుమారు 2000 మంది దరఖాస్తులు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వేల సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. కొల్లాపూర్ నియోజక వర్గానికి 3,500 ఇండ్లు మంజూరయ్యాయి. ఏడు మండలాలు ఉన్నాయి. మండలానికి 500 ఇండ్లు మంజూరయ్యే అవకాశం ఉంది. కానీ 70 మంది ఓటర్ల గాను ఒకరికి ఇల్లు మంజూరు చేయాలని ప్రతినిధుల్లో చర్చ కొనసాగుతుంది. ఇటీవల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి మండలంలోని వెలగొండ, దగడపల్లి, మియాపూర్, అమ్మాయి పల్లి, చిన్నంబావి రత్నగిరి కాలనీలో, గోవర్ధనగిరి గ్రామాలలో ఇంటింటి సర్వే చేసి ఇండ్లు లేని వారి, భూమి లేని వారి కుటుంబాలను వివరాలను సేకరించడం జరిగింది ప్రతి గ్రామంలో 40 నుంచి 50 వరకు ఇల్లు లేని పేదలు పూరి గుడిసె పెంకటీలలో రేకుల షెడ్యూల్లో మట్టి మిద్దెల్లో నివాసం అంటున్నారు. అదేవిధంగా కూడా భూమిలేని పేదలు కూడా 30 నుంచి 40 వరకు వ్యవసాయ కూలీలు కూలి పని చేస్తూ, వృత్తిదారులు తమ కాయ కష్టం తో రోజువారి జీవనాన్ని కొనసాగిస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేర్కొంటున్నారు. గోవర్ధనగిరి గ్రామంలో అర్హులైన అందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు సీపీఐ(ఎం) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఉమ్మడి మండలాల్లోని గ్రామాలలో భూమి లేని నిరుపేదలకు ప్రతి సంవత్సరం 12000 రెండు విడతలుగా ఇచ్చేందుకు అర్హులపై సంబంధిత శాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీలు ఉన్నట్లు గుర్తించారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో అమలయ్యే పథకానికి భూమిలేని నిరుపేద కుటుంబాలను ఎంపిక చేస్తారో లేదో వేచి చూడాలి. గ్రామాలలో రైతుల పొలాలలో కోళ్ల ఫారాలు, పెట్రోల్ బంకులు ఇంటి నిర్మాణాలు, పరిశ్రమలు రియల్ ఎస్టేట్ భూములను అధికార రెవెన్యూ వ్యవసాయ అధికారులు పరిశీలన చేసి సర్వే చేసి సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించి భరోసా నుంచి తొలగించడం జరుగుతుందని పేర్కొంటున్నారు. ఏది ఏమైనా పటికి ప్రతి గ్రామంలో ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలపై అందరూ ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన అమలులో భాగంగా 4 సంక్షేమ పథకాలను ఈనెల 26 న మంజూరు చేయడం జరుగుతుంది కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు ఆత్మీయ భరోసా వంటి సంక్షేమ పథకాలను అమలు చేయడానికి రంగం సిద్ధం చేస్తుంది మండల స్థాయి అధికారుల బృందాలు ఆయా గ్రామాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభల్లో వివరాలను వివరించడం జరుగుతుంది 24 తర్వాత ప్రభుత్వానికి నివేదిక అధికారుల బృందం ఇవ్వనుంది.26వ తేదీన గ్రామాలలో సంక్షేమ పథకాలు మంజూరైన లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుంది అర్హులకే అందాలనే జిల్లా దీపనగండ్ల కలెక్టర్ జిల్లాస్థాయి సంబంధిత శాఖ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి వివరించడం జరిగింది.

ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



ఇటీవల వర్షాకాలంలో మట్టి మిద్దే కూలిపోవడం జరిగింది సెంటు భూమి లేదు రోజువారి కూలి పనులు చేసుకుంటూ గొర్రె పిల్లలు మేపుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాను. నా భార్య కూడా రోజు కూలి పనికి వెళుతుంది ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మంజూరు చేయాలి.

ముంత కురుమయ్య
,గోవర్ధనగిరి గ్రామం.

షరతులు లేకుండా ఇవ్వాలి



గ్రామాలలో రోజు కూలి పని చేసుకొని కాయ కష్టం మీద జీవనం సాగిస్తున భూమిలేనివ్యవసాయ కూలీలకు, వృత్తిదారుల పనులపై పనిచేస్తున్న పేదల ందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోస ఇవ్వాలి వాలి. అధికారులు గ్రామాలలో సర్వే చేసినప్పుడు అర్హులను గుర్తించి అందరికీ పథకాలు వర్తింప చేయాలి కొంతమందికి మంజూరు చేసి మిగిలిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోమని ఇది నిరంతర ప్రక్రియ అని చెప్పి చేతులు దులుపు కోకుండా ఉండాలి.

నిరంజన్ ,
వ్యవసాయ కార్మిక సంఘం, మండల కార్యదర్శి వీపనగండ్ల.

అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వాలి



గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఎలాంటి నిబంధన లేకుండా 4 సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు అందించాలి. గత కొన్ని ఏండ్లుగా రేషన్ కార్డు లేక ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లో ప్రజలు రేషన్ కార్డులు దరఖాస్తులు చేసుకున్న వారందరికీ కార్డులు జారీ చేయాలి.

వెంకటేష్ ,వ్యవసాయ కార్మిక సంఘం
మండల అధ్యక్షులు చిన్నంబాయి

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి.



గ్రామంలో మా అత్తమామలు , భర్త కూడా రోజువారి వ్యవసాయ కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తూ రోజు కూలి పనులు చేసి చనిపోవడం జరిగింది. నేను కూడా రోజు కూలి పనులు చేసుకుంటున్నాను. నాకు సెంటు భూమి లేదు. శిథిలావస్థలో ఉన్న మట్టి ఇంటిలోనే నివాసం ఉంటున్నాం . ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా మంజూరు చేయాలి

రమాదేవి ,వ్యవసాయ కూలి, వెలగొండ గ్రామం చిన్నంబాయి మండలం.

ప్రభుత్వ నిబంధన ప్రకారం అర్హుల ఎంపిక చేస్తాం



ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరిస్తూ పకడ్బందీగా గ్రామాలలో సర్వే కొనసాగుతుంది. ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాల కోసం అర్హులను ఎంపిక చేస్తారు. దరఖాస్తులు చేసుకున్న వారందరినీ పరిశీలన చేస్తున్నారు. దరఖాస్తు చేసుకొని ఎవరైనా ఉన్నవారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు ఇది నిరంతర ప్రక్రియ కొనసాగుతూ ఉంటుంది

శ్రీనివాసరావు, ఎంపీడీవో వీపనగండ్ల